# నిజం చెప్పుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 11-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:214 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఐపీఎస్ అధికారి ఆత్మహత్య

హర్యానా పోలీస్ శాఖలో తీవ్ర సంచలనం రేగింది. ఐపీఎస్ అధికారి వై. పూరన్ కుమార్ ఆత్మహత్య కేసులో ఏకంగా ఆ రాష్ట్ర డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) శత్రుజీత్ సింగ్ కపూర్‌తో పాటు మరికొందరు ఉన్నతాధికారులపై కేసు నమోదైంది. ఆత్మహత్యకు ప్రేరేపించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.






### భారత గడ్డపై నుంచి పాకిస్థాన్‌కు

## ఆఫ్ఘనిస్థాన్ వార్నింగ్

- ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టామన్న తాలిబన్లు
- తమ బాటలోనే నడవాలంటూ పాకిస్థాన్‌కు ఆఫ్ఘన్ మంత్రి హితవు
- తమ ధైర్యాన్ని పరీక్షించవద్దంటూ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక

న్యూఢిల్లీ,అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
భారత పర్యటనకు వచ్చిన ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ, పొరుగు దేశం పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ దేశంలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టామని స్పష్టం చేసిన ఆయన, శాంతి స్థాపన కోసం పాకిస్థాన్ కూడా తమ మార్గాన్ని అనుసరించాలని హితవు పలికారు. అంతేకాకుండా, కాబూల్‌పై జరిగిన వైమానిక దాడుల వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు.

### హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం

### హైటెక్స్‌లో ప్రాపర్టీ షోను ప్రారంభించిన భట్టి విక్రమార్క, జూపల్లి

- భాగ్యనగరంలో ఎకరం భూమి రూ. 177 కోట్లు పలికిందంటేనే అర్థం చేసుకోవచ్చు: మల్లు భట్టి విక్రమార్క
- హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి
- ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రభుత్వ వేలంలో ఎకరం భూమి రూ. 177 కోట్లకు అమ్ముడుపోవడం నగర రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో తెలియజేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ నరేడ్కో ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ప్రతి సంవత్సరం పట్టణాభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ. 10,000 కోట్లు కేటాయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం దాదాపు రూ. 13,000 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరే ఇతర నగరంలో లేని విధంగా హైదరాబాద్‌లో 24 గంటలు నాణ్యమైన విద్యుత్, మంచినీటి సరఫరా జరుగుతోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నగరంలో ఎలక్ట్రికల్ బస్సులే నడుస్తాయని ఆయన తెలిపారు.



### ట్రంప్‌కు దక్కని నోబెల్ శాంతి

## బహుమతి

- 2025 నోబెల్ శాంతి పురస్కారంపై రేగిన వివాదం
- వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు అవార్డు
- నోబెల్ కమిటీ నిర్ణయాన్ని తప్పుబట్టిన వైట్ హౌస్

అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
2025 సంవత్సరానికి గాను ప్రకటించిన ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారం తీవ్ర వివాదానికి దారితీసింది. వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు ఈ బహుమతిని ప్రకటించడంపై అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఎంపిక ప్రపంచ శాంతి పట్ల నిబద్ధతను కాకుండా, రాజకీయ పక్షపాతాన్ని ప్రతిబింబిస్తోందని ఘాటుగా విమర్శించింది.

## రాష్ట్ర ప్రగతికి ఇవే కీలకం

- నెల్లూరులో విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం
- పోర్టులు, ఎయిర్‌పోర్టులతో జిల్లాకు మహర్దశ అన్న చంద్రబాబు



అమరావతి,అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
పోర్టులు, విమానాశ్రయాల ఏర్పాటుతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని, ఈ ప్రగతిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్థిక ప్రగతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూప్ చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు.

## వరల్డ్ క్లాస్ క్రికెట్‌కు విశాఖ సంసిద్ధం

- ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025కు విశాఖ ఆతిథ్యం
- ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ



అమరావతి,అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
ప్రతిష్ఠాత్మక ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025కు ఆతిథ్యం ఇచ్చే నగరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని సుందర నగరం విశాఖపట్నం కూడా ఉందన్న సంగతి తెలిసిందే. నిన్ననే విశాఖలో భారత్, దక్షిణాఫ్రికా మ్యాచ్ జరిగింది. దీనిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రానికే గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ, "ఐసీసీ మహిళల ప్రపంచకప్ మన అందమైన నగరానికి రావడం చాలా సంతోషంగా ఉంది. విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా ఈ మెగా టోర్నీ మ్యాచ్‌లు జరగనున్నాయి.



### పసిడి ప్రియులకు

## గుడ్‌న్యూస్

- 22 క్యారెట్ల బంగారంపై రూ.1,700 తగ్గుదల
- 24 క్యారెట్లపై రూ.1,860 మేర పడిపోయిన ధర
- వెండి కిలోపై రూ.3,000 జంప్

హైదరాబాద్,అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
గత ఇరవై రోజులుగా నిరంతరాయంగా పెరుగుతూ కొనుగోలుదారులకు ఆందోళన కలిగిస్తున్న బంగారం ధరలు ఈరోజు భారీగా తగ్గుముఖం పట్టాయి. పసిడి కొనాలనుకునేవారికి ఇది పెద్ద ఊరటనిచ్చే అంశం. అయితే, బంగారానికి భిన్నంగా వెండి ధర మాత్రం ఒక్కరోజే గణనీయంగా పెరిగింది.

### ఇప్పటికైనా కాంగ్రెస్ తప్పు

## తెలుసుకోవాలి

- బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తామన్న ఈటల
- తమిళనాడులో రిజర్వేషన్లను అధ్యయనం చేసి రావాలని చెప్పానన్న ఈటల
- ప్రజలను గోల్‌మాల్ చేయకుండా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఈటల



హైదరాబాద్,అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు రిజర్వేషన్లు రావడం బీజేపీ ఆకాంక్ష అని, పార్టీ ఎల్లప్పుడూ బీసీల వెంటే ఉంటుందని ఆ పార్టీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడకి రమ్మన్నా సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. తమిళనాడులో ఈ రిజర్వేషన్లు విజయవంతమయ్యాయని, అక్కడ అధ్యయనం చేయాలని గతంలో తాను చాలాసార్లు సూచించానని గుర్తు చేశారు.దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిగినవి షెడ్యూల్డ్ ట్రైబల్, షెడ్యూల్ క్యాస్ట్ అని, వారి జనాభా ఎంత ఉంటే అంత శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 90 శాతం మంది ఉంటే 90 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తప్పు తెలుసుకొని క్షమాపణ చెప్పి వెంటనే ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు.



## తగ్గేదేలే

- హైదరాబాద్‌లో భారీగా పెరిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు
- సెప్టెంబర్‌లో రూ. 4,804 కోట్లకు చేరిన లావాదేవీల విలువ
- గతేడాదితో పోలిస్తే 70 శాతం పెరిగిన రిజిస్ట్రేషన్ల విలువ

హైదరాబాద్,అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ కొత్త రికార్డులను సృష్టిస్తోంది. సాధారణంగా అమ్మకాలు నెమ్మదిగా సాగే పితృపక్షాల సమయంలోనూ రిజిస్ట్రేషన్ల జోరు తగ్గలేదు. సెప్టెంబర్ నెలలో నగరంలో జరిగిన గృహ రిజిస్ట్రేషన్ల విలువ ఏకంగా రూ. 4,804 కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 70 శాతం అధికమని ప్రముఖ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా శుక్రవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.

### హైదరాబాద్‌లో

## డ్రగ్స్ రాకెట్

- రూ.70 కోట్ల విలువైన 220 కిలోల ఎపిడ్రిన్ స్వాధీనం
- ఫార్మా కంపెనీలోనే మత్తుమందుల తయారీకి ఒప్పందం
- పాత నేరస్థుడితో కలిసి యజమానుల భాగస్వామ్యం



జీడిమెట్లలో నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,అక్టోబర్10,(నిజం చెప్పుతాం)
హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి డ్రగ్స్ రాకెట్‌ను ఈగల్ బృందాలు ఛేదించాయి. అత్యంత ప్రమాదకరమైన ఎపిడ్రిన్ మత్తుమందును తయారుచేస్తున్న ఓ ముఠాను అరెస్ట్ చేశాయి. జీడిమెట్లలో గురువారం జరిపిన ఈ దాడిలో నలుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.70 కోట్ల విలువైన 220 కిలోల ఎపిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు కాకినాడకు చెందిన వత్సవాయి శివరామ కృష్ణ పరమావర్మ అని, అతడికి గతంలోనూ మత్తుమందుల కేసుల్లో నేరచరిత్ర ఉందని పోలీసులు తెలిపారు. తన పాత మిత్రుడైన అనిల్‌తో కలిసి గతేడాది ఈ డ్రగ్స్ తయారీకి పథకం రచించాడు. వీరిద్దరికీ కెమికల్ కంపెనీలలో పనిచేసిన అనుభవం ఉండటంతో, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఈ దందాకు తెరలేపారు.



### పాక్‌కు కొత్త క్షిపణులు

## లేనట్టే

- పాక్‌కు కొత్తగా అమ్రామ్ క్షిపణులంటూ వచ్చిన వార్తలు
- ఊహాగానాలకు తెరదించిన అమెరికా రాయబార కార్యాలయం

పాకిస్థాన్‌కు అత్యాధునిక గగనతల క్షిపణులను విక్రయిస్తున్నారంటూ గత కొన్ని రోజులుగా వస్తున్న వార్తలపై అమెరికా స్పష్టత నిచ్చింది. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఆ దేశానికి కొత్తగా అమ్రామ్ క్షిపణులను అందించడం లేదని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది.

# చనిపోయిన వారి బియ్యం అక్రమంగా దోచేస్తున్న రేషన్ డీలర్..!



భూదాన్ పోచంపల్లి,అక్టోబర్10: నిజం చెపుతాం (మహేష్):ప్రభుత్వం పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, భీమనపల్లి గ్రామానికి చెందిన ఓ రేషన్ డీలర్ భారీ మోసానికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో చనిపోయిన లబ్ధిదారుల కార్డులను రద్దు చేయకుండా, వారి పేర్లను వినియోగించుకుని ప్రతి నెలా ప్రభుత్వం కేటాయించిన క్వింటాళ్ల కొద్దీ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి, సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో కొంత కాలంగా పలువురు రేషన్ లబ్ధిదారులు మరణించినా, వారి రేషన్ కార్డులను డీలర్ రద్దు చేయించలేదని తెలుస్తోంది. ప్రతి నెలా వారి కోటా బియ్యాన్ని రేషన్ డీలర్ తీసుకుంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ విధంగా సుమారు కొన్ని సంవత్సరాలుగా వందల క్వింటాళ్ల బియ్యం అక్రమంగా మళ్లించినట్లు సమాచారం.ఈ విషయంపై అనుమానం వచ్చిన కొందరు గ్రామస్తులు డీలర్‌ను ప్రశ్నించగా, తమకు తెలియదన్నట్లుగా పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. దీనిపై అధికారులు వెంటనే స్పందించి, సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన రేషన్ డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, పేదలకు దక్కాల్సిన బియ్యాన్ని తిరిగి వారికి అందేలా చూడాలని భీమనపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

చింతపల్లి అక్టోబర్ 10 నిజం చెపుతాం.

చింతపల్లి మండల పరిధిలోని మాల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శుక్రవారం.రోజు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డి ఎం హెచ్ ఓ) డా.పుట్ల శ్రీనివాస్ విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణి స్త్రీల వివరాలు,హై రిస్క్ కేసుల డేటా,ఫీవర్ సర్వే మరియు ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించారు.వార్డు లో చికిత్స పొందుతున్న రోగులను అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ ఆర్ డి టి కిట్ల నిల్వలను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కళ్యాణ్ చక్రవర్తి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశీకృష్ణ ,మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే కు నిరసన

**- మునుగోడు కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**

**- బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకుల దిష్టి బొమ్మ దగ్ధం**

మునుగోడు అక్టోబర్ 10 (నిజం న్యూస్): బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదు అని బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ అన్నారు కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావు బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయిఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నేపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదు చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్ల జీవో పై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడానికి బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా నిరసిస్తుందని, ఇది బీసీ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బూడిద లింగయ్య యాదవ్ అన్నారు ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు.బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే ఈరోజు రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చేది అవకాశం లేదని అన్నారు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునే



అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారాని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, బిజెపి ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గుచేటు అన్నారు బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేశారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిదమల్లికార్జున్ యాదవ్, యువజన సంఘం కార్యదర్శి అనగంటి కృష్ణ,సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి,తోట నర్సింహ చారి, ఈదులకంటి కైలాసం, మాజీ సర్పంచ్ మిరియాల వెంకన్న, మాలిగా యాదయ్య,బొడ్డు నాగరాజు,జిట్టగొని యాదయ్య,నేరటి మల్లేష్ యాదవ్,మంటిపెల్లి లక్ష్మణ్, జనిగల ముత్యాలు, బొల్లం సైదులు, బీసం కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# కాల్వలు లేక.. రోడ్లపై పారే..!

చింతపల్లి అక్టోబర్ 10 నిజం చెపుతాం చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో 9వ వార్డులో చినుకు పడితే రహదారులన్నీ బురదమయంగా మారుతున్నాయి. మురుగునీరు ప్రవహించేందుకు సరైన కాల్వలు లేకపోవడంతో ఇళ్ల ముందు,రోడ్లపై రోజుల తరబడి నిలుస్తుంది. దీంతో అడుగు ముందుకు వేసే పరిస్థితి లేకుండా పోయింది. దోమలు సైతం పెరిగిపోవడంతో మరింత ఇబ్బందులకు గురవుతున్న మనీ 9వ వార్డు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఆలేరు మున్సిపల్ ఆఫీసులో ఘనంగా ఆర్.టి.ఐ వారోత్సవం

ఆలేరు అక్టోబర్ 10 (నిజం చెపుతాం) కమీషనర్ %ు% డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్ మరియు శ్రీయుత జిల్లా కలెక్టర్ %ు% మెజిస్ట్రేట్, అదనపు కలెక్టర్ యాదాద్రి భువనగిరి ఆదేశాల మేరకు శుక్రవారం ఆలేరు పురపాలక సంఘ కార్యాలయంలో ఆర్.టి.ఐ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. శ్రీనివాస్,మేనేజర్ బి.జగన్ మోహన్,వార్డు అధికారి లు,కార్యాలయ సిబ్బంది,ఆర్.పి లు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# వ్యవసాయ అధికారి నుండి డిఎస్పీ ఉద్యోగానికి ఎంపికైన వర్షిత

**- అభినందనలు తెలిపిన నారాయణపురం మాజీ ఆదర్శ రైతులు**

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్10,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వ్యవసాయ అధికారిగా గత సంవత్సరంలో నియమితులైన వర్షిత విధులు నిర్వహిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 కి ఎంపికై ప్రభుత్వం నుండి డి.ఎస్.పి ఉద్యోగ నియామక పత్రం అందుకున్నారు.పట్టుదలతో సాధించలేనిది ఏమీ లేదు అని నారాయణపురం వ్యవసాయ అధికారి వర్షిత నిరూపించారు.ఈ సందర్భంగా నారాయణపురం గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజు వ్యవసాయ అధికారి కార్యాలయంలో హర్షిత కి నారాయణపురం మాజీ ఆదర్శ రైతులు పల్లె మల్ల రెడ్డి , రాచకొండ రమేష్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో వ్యవసాయ అధికారిగా వర్షిత చేసిన సేవలు మరువలేని వాని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.మునుముందు ఇంకా పై స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు.



# నేటి యువతకు ఆదర్శం చెరుకుపల్లి హరికాంత్

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్10,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రానికి చెందిన చెరుకుపల్లి హరికాంత్,యువతకు ఆదర్శంగా నిలిచారు.తనదైన శైలిలో యూట్యూబ్లో యువతకు సరైన మార్గా దిశ నిర్దేశకులుగా వీడియోలు చేస్తూ ఆదర్శంగా నిలిచారు.ఈ నేపథ్యంలో నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు,నిండి అలుగు పోస్తున్న సందర్భంగా హరికాంత్ చెరువు చెలిమ,నుండి అలుగు,వరకు ఈత కొడుతూ ఆగకుండా వచ్చారు.నేటి యువతరం సహజ సిద్ధమైన ఈతను మరిచిపోయారు.కొంతమంది యువకులు పలు మాదకద్రవ్యాలకు వ్యసన పరులుగా మారి బంగారు భవిష్యత్తును ఆగం చేసుకుంటున్న సందర్భాన మర్చిపోయిన ఈతను వెలికితీస్తూ యువతకు ఆదర్శంగా నిలిచారని పలువురు గ్రామస్తులు ఆయనను అభినందించారు.





# ప్రభుత్వ ఆస్పత్రి ముందు కార్మికుల ధర్నా

జడ్చర్ల అక్టోబర్ 10,(నిజం చెపుతాం) %అ% ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా తమతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇవాళ ఆస్పత్రిలో విధులు బహిష్క రించి ఆస్పత్రి ఎదుట కాంట్రాక్ట్ కార్మికులు ధర్నాకు దిగారు. నాలుగు నెలల నుండి జీతాలు చెల్లించకపోవడంతో ఇల్లు గడవక, పిల్లల స్కూల్ ఫీజులు, నిత్యావసర సరుకు లకు డబ్బులు లేక దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నామని అన్నారు. జీతాలు చెల్లించాలని కాంట్రాక్టర్ని అడిగితే కార్మికులను విధుల నుండి తొలగిస్తానని బెదిరిస్తున్నాడని కార్మికులు ఆరోపించారు. తమకు నాలుగు నెలల జీతం ఇప్పించి, ఉద్యోగ భద్రత కల్పిం చాలని కార్మికులు డిమాండ్ చేశారు.



# రామగుండం నియోజకవర్గంలో.. బీసీ బంద్ విజయవంతం

రామగుండం అక్టోబర్ 10,( నిజం న్యూస్) స్థానిక రామగుండం నియోజకవర్గం,తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొలవేణి నరేష్ ఆధ్వర్యంలో..రామగుండం నియోజకవర్గంలో.. తెలంగాణ బంద్ భాగంగా..బంద్ పిలుపును ఇవ్వడం జరిగింది.శుక్రవారం నాడు బంద్ విజయవంతం జరిగింది.రాష్ట్రంలో బీసీలను అణిచి వేస్తున్న,తెలంగాణ బంద్ కు పిలుపు ఇవ్వడంతో పెద్దపల్లి జిల్లా,రామగుండం నియోజకవర్గంలో.. తెలంగాణ బీసీ ప్రజా సంఘం నాయకుల ఆధ్వర్యంలో.. బంద్ విజయవంతం జరిగింది.ఈ కార్యక్రమంలో..పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రాళ్లబండి ప్రసాద్,రామగుండం అధ్యక్షులు పోలవేణి నరేష్,రామగుండం ఉపాధ్యక్షులు గర్వంగుల శ్రీకాంత్ గౌడ్,ఎనగందుల మల్లేష్,మత్రి శంకర్, మిల్ పూరి శ్రీకాంత్,పొన్నాల సంహిత్,నాయిని అన్వేష్,ఆకుల వినయ్, మహేష్,నిహాల్,అధిక సంఖ్యలో..నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారాన్ని నిర్దేశిత వ్యవధిలోగా అందించాలి






**-కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) అక్టోబర్ 10: శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "సమాచార హక్కు చట్టం %-% 2005" వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలని సూచించారు. అలాగే స్వచ్ఛందంగా ఇవ్వాల్సిన సమాచారాన్ని పౌరులకు సులభంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తానని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తారని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎస్డిసి రమేష్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు

జడ్చర్ల అక్టోబర్ 10 (నిజం చెపుతాం) గురువారం మండలం న్యాయ సేవ అధికార సంఘం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య దినోత్సవం ఉన్నందున బాదేపల్లిలో శ్రీ సత్తేశ్వర సేవా ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి అక్కడ ఉన్న మానసికంగా బాధపడుతున్న వారిని పరామర్శించి మరియు శ్రీ సత్తేశ్వర సేవాశ్రమమును నిర్వహిస్తున్న వారిని అభినందించడం జరిగినది ఈ యొక్క అవగాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా శ్రీ మహమ్మద్ ముదస్సిర్ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ ఎంఏ మాలిక్ షాకీర్ బార్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాసులు గౌడ్ పురుషోత్తం రావు ఎస్ ప్రశాంత్ ఎస్ రాములు జి విశ్వేశ్వర్ సాహితి రెడ్డి శ్రీ సత్యశ్వర సేవ ఆశ్రమం చైర్మన్ చిత్తనూరు ఈశ్వర్ చిత్తనూరు రామకృష్ణ పాల్గొన్నారు



# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఆరోగ్యం బాగుంటేనే మనిషికి సంతోషం.

మహబూబాబాద్, అక్టోబర్.10, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించగలరని మానసికంగా సమస్యలతో సతమతమైన వ్యక్తి అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఉ ంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పది మందిలో ఒకరు మానసిక ఆరోగ్య%శీ% తో కృంగిపోతున్నట్టు ఆయన వివరించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 10న జరుపుకునే ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి, అపోహలను తొలగించడానికి, మరియు సేవల ప్రాధాన్యతను గుర్తుచేయడానికి ఒక గొప్ప వేదికని ఈ సంవత్సరం యొక్క నినాదం" సేవల లభ్యత, విపత్తులు మరియు అత్యవసర




పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం"మన సమాజం ఎదుర్కొంటున్న అత్యవసర సవాళ్లను ప్రతిబింబిస్తోందని ప్రకృతి మహమ్మారులు, రోడ్డు ప్రమాదాలు వంటి విపత్తులు ప్రజల జీవితాలను ఒక్కసారిగా మార్చేస్తాయని ఇల్లు, అస్తి, కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులు వైపరీత్యాలు, యుద్ధాలు, ఉగ్రవాద దాడులు, వలసలు, భయం, నిరాశ, ఆందోళన, మరియు తీవ్ర మానసిక ఒత్తిడిని అనుభవిస్తారని. ఇటువంటి పరిస్థితుల్లోమానసిక ప్రథమ చికిత్స మరియుమానసిక సేవలు అందించడం అత్యవసరం ఆయన పేర్కొన్నారు.

# మాణిక్య నగర్ కాలనీకి రోడ్డు ఏర్పాటు చేయాలి

## - మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా మున్సిపల్ డిఈకి వినతి పత్రం



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 10(నిజం న్యూస్)శు క్రవారం సిపిఎం పార్టీ టూ టౌన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ డి ఈ ఉ పేందర్ గారికి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ కార్యదర్శి సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలోని 20వ వార్డులో ఉన్న మాణిక్య నగర్ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు అవుతుంది. గతంలో ఉన్న మేజర్ గ్రామపంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు మున్సిపల్ ఏర్పడిన నాటినుండి మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు చిన్న పని కూడా చేయలేదని విమర్శించారు. ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు ఓరువకాల్వ పక్క నుండే చీకట్లో కాలినడకన వెళ్లేవారని అన్నారు. ఈ మధ్యలో బస్తీ దావకాన కట్టుచున్నారుపనులు జరుగుచున్నవి నడిచి వెళ్లే దారి కూడాలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే కాలనీకి రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వీధిలైట్లు లేకపోవడం వలన చీకట్లో కాలనీకి వెళ్లాలంటే పాములు కరిసే ప్రమాదం ఉంది. వెంటనే వీధి దీపాలు పెట్టించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా కాలనీలో చెత్తాచెదారం పెరిగి దోమలు కుట్టి డెంగ్యూ టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వస్తున్నాయని దుయ్యబట్టారు వెంటనే చెత్తను శుభ్రపరచాలని డిమాండ్ చేశారు లేని వెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు దేవత్ హేమా నాయక్. ఎర్ర శ్రీనివాస్ .ఎస్ కే తజ్జు. గుండా వెంకటేశ్వర్లు. మాచర్ల భాస్కర్. ఎండి ఖదీర్. గణేష్. పాము రవి .పల్లపు అంజి .ధనలక్ష్మి. శశిరేఖ. పగిళ్ల వెంకన్న. ఎండి ఇర్ఫాన్ .షరీఫ్. అప్సర్. కొత్తపల్లి శీను. రాము. సుందర్. కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏటీసి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) అక్టోబర్ 10: విద్యార్థులు చేసే పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలని, నైపుణ్యం ఉ న్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తారంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని (ఏటీసీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లను, పరికరాలను పరిశీలించి వాటి పని విధానాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేసినందున వాటిని సమర్థంగా ఉ పయోగించి నైపుణ్యం సాధించాలని విద్యార్థులకు సూచించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. క్రమం తప్పక కళాశాలకు హాజరు కావాలని, ఎంపిక చేసుకున్న కోర్సుల్లో చక్కటి నైపుణ్యం సాధించాలని సూచించారు. ప్రిన్సిపల్ జూమ్లా నాయక్ కలెక్టర్‌కు ఏటీసీలో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల వ్యవధిలో 6 కోర్సులు



అందుబాటులో ఉన్నాయని, మొత్తం 244 మంది విద్యార్థులు నమోదు చేసుకునే అవకాశం ఉండగా ఇప్పటివరకు 172 మంది విద్యార్థులు నమోదు అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూమ్లా నాయక్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించిన వైద్య బృందం

## - బుధరావుపేటలో మెడికల్ క్యాంపులు

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 10(నిజం న్యూస్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు బుధరావుపేట గ్రామంలో మరియు మంగళవారిపేట్ సబ్‌సెంటర్ పరిధిలోని కొద్ది మత్ తండాలో డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తూ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.క్యాంప్‌లో డెంగ్యూ, మలేరియా ర్యాపిడ్ కిట్లతో పరీక్షలు నిర్వహించి, జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు.దోమల పెరుగుదలను నివారించేందుకు సబ్‌యూనిట్ ఆఫీసర్ నంద పర్యవేక్షణలో తిమోఫాస్ మందుతో మురికినీటి గుంటలు, సైడ్ కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో స్ప్రే చేయించగా, ఇండ్లలో పైరేత్రిమ్ మందు స్ప్రే చేయడం జరిగింది.ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే పాటించాలని, నీరు నిల్వ ఉ ండనీయకూడదని వైద్య సిబ్బంది సూచించారు. వేపాకు పొగ వేసుకోవడం, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు తొలగించడం, వారానికి ఒకసారి నీటి డబ్బాలు, డ్రమ్ములు



శుభ్రపరచడం, కిటికీలు%-%డోర్లకు దోమతెరలు అమర్చుకోవడం, అవసరమైతే ఆయిల్ బాల్స్ వేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.=ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, ఏ ఎన్ ఎం లు జ్యోతి, వినోద, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్, ఆశా వర్కర్లు భవాని, భారతమ్మ, లలిత, శారద, నీలా రఫీనా, అనిత, సునీత, గ్రామ కార్యదర్శులు రజిత, దివ్య, పంచాయతీ సిబ్బంది సురేష్, సంతోష్, పంతులు తదితరులు పాల్గొన్నారు.

# గార్ల రైల్వే స్టేషన్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని,

- రైల్వే డిఆర్ఎం కు వినతి పత్రం.

గార్ల, అక్టోబర్ 10, నిజం న్యూస్:- శాతవాహన ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేయాలని,మరియు.మూడు నాలుగు రైల్వే లైన్ పడుతున్నందున,రాంపురం పరిసర ప్రాంతాల, ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని,గార్ల రైల్వే స్టేషన్ రెండువైపులా ఫ్లాట్ ఫారం పొడిగించాలని,మరియు డిస్ప్లే సౌకర్యం కల్పించాలని,

గార్ల రైల్వేస్టేషన్ లోని పలు సమస్యలపై రైల్వే డిఆర్ఎం, గోపాలకృష్ణకు, వినతిపత్రం సమర్పించడమైనది, సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులను పిలిపించి విచారణ చేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గార్ల రైల్వే



ప్రయాణికుల తరపున ప్రముఖులు, పానుగంటి రాధాకృష్ణ, ఏసు మల్ల రాజశేఖర్, కే,ఈశ్వర్ లింగం, ముదులాకర్ శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జాగృతి సేన సమావేశం

జడ్చర్ల అక్టోబర్ 10 (నిజం చెపుతాం) నియోజకవర్గంలోని,బీసీ, కుల,ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి చట్ట బద్దత తో కూడిన 42శాతం రిజర్వేషన్ లసాధన కోసం త్వరలో నే ద్యమకార్యాచరణరూపొందిస్తామనిమండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశం లోబీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులుబూర్గుపల్లి కృష్ణ యాదవ్, రజక సంఘము జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ లు తెలిపారు. బీసీలను మోసం చేయడం రేవంత్ రెడ్డికి ఇదే మొదటి సారి కాదని 2018, 2023 అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు 34 స్థానాలు కేటాయిస్తామని ప్రకటించి మోసం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను అమలు చేసే ఉద్దేశం లేకపోవడం వల్లే కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేలేకపోయారని చెల్లని జీవో 9 తెచ్చికోర్టు ఎన్నికలు జరగకుండా స్టే ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య కారణమని బీసీ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు,మంత్రులు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకై ముఖ్యమంత్రి పై ఒత్తిడి తేవాలని కోరారు . రాష్ట్రవ్యాప్తంగా బీసీలు



రిజర్వేషన్ల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రజక సంఘం జాతీయ అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నరసింహులు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుసురభి విజయకుమార్, జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, శివశంకర్, మండల కార్యదర్శిలు, సురభి రఘు,చెన్నయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తున్న బాదేపల్లి హై స్కూల్ శతాబ్ది ఉత్సవాల వాహనం...

జడ్చర్ల అక్టోబర్ 10 (నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాదేపల్లి పూర్వ విద్యార్థుల శతాబ్ది ఉత్సవాల భాగంగా నిర్వహిస్తున్న సన్నాహక సమావేశంకు సంబంధించిన ప్రచార వాహనం శుక్రవారం కోడుగల్ గ్రామానికి చేరుకుంది.వాహనం గ్రామంలో తిరుగుతూ పూర్వ విద్యార్థులను, ప్రజలను కలుసుకుని శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేసింది...ఈ కార్యక్రమంలో మేము తప్పకుండా పాల్గొంటామని అదేవిధంగా మా అందుబాటులో ఉన్న పూర్వ విద్యార్థులందరికీ తెలియజేసి వారిని పాల్గొనే విధంగా కృషి చేస్తామని




తెలియజేస్తూ... శతాబ్ది ఉత్సవాలు కమిటీకి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.. తెలియజేశారు ఉపాధ్యాయుడు తాహెర్

# అక్రమ ఇసుక వేలం పాట..



**-తాహశీల్దార్ నాగరాజు.**

బయ్యారం:అక్టోబర్.10.(నిజం చెపుతాం)మండల ప్రజలకు,భవన నిర్మాణ యజమానులకు బయ్యారం మండలంలో పోలీస్ స్టేషన్ నందు పట్టివేతకు గురి అయిన ఒక ట్రాక్కు ఇసుక బయ్యారం పోలీస్ స్టేషన్ నందు ఉన్నందున వేలం ద్వారా విక్రయం చేయబడునని మండల తహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 13న ఉదయం 11:00 గంటలకు వేలం పాట నిర్వాహించబడును. కావున ఆసక్తి ఉన్నవారు ఇట్టి వేలంలో పాల్గొన వచ్చునని శుక్రవారం తెలిపారు.వేలం -నిబంధనలు. ఇసుక వేలం పాట పాడిన వారు వెంటనే వేలం పాట మొత్తం సొమ్మును చలనా రూపంలో చెల్లించవలేనని,ఇసుక మండల పరిధి దాటి పోరాదని,సరియైన ధర రాకపోతే ప్రభుత్వం వారికి వేలం రద్దు చేసే అధికారం కలదు.అన్ని విషయములో తుది నిర్ణయం తహశీల్దార్ కు ఉండునని తెలుపనైనది.ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనవచ్చాన్నారు.

# బీసీల పై కుట్రలను తిప్పి కొడతాం

## - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ - జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్



జడ్చర్ల అక్టోబర్ 10 (నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికలకు అలాగే 42% రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు స్టే విధించడాన్నీ నిరసిస్తూ బీసీ సమాజ్ మరియు బీసీ కుల సంఘాలు,ప్రజా సంఘాలు ,విద్యార్థి సంఘాలు, మేధావుల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేకుండా ముందుకు వెళ్లి ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు మరియు బీసీ రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు స్టే విధించే వరకు తీసుకువచ్చిందనిఅన్నారు..తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితే తప్ప చట్టబద్ధత ఉండదని మొదటి నుంచి చెప్తూ ఉన్నామని కాని ఆ విషయంలో అన్ని పార్టీలు బీసీలను మోసం చేసేందుకే ప్రయత్నం చేశాయని శ్రీనివాస్ సాగర్ అన్నారు.. రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీల అధినాయకత్వం మొత్తం అగ్రవర్ణ చేతిలో ఉంది కాబట్టి బీసీల 42 శాతం రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ,బిజెపి, బిఆర్ఎస్ బీసీలను ఓటు బ్యాంకు గానే వాడుకునేందుకే చూస్తున్నారు తప్ప చట్టసభల్లో బీసీ లకు తగు ప్రాతినిధ్యం కల్పించి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికపరంగా ముందుకు తీసుకు వెళ్దామనే కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు..కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించినట్లుగా 42% రిజర్వేషన్ల తర్వాతనే స్థానిక స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నేను పూక్షంలో బీసీలందరూ ఐక్యమత్యంతో మన ఓటు మనకే వేసుకుందాం అని నిదానంతో ముందుకెళ్లి రేపు జనరల్ స్థానాలలో కూడా బీసీలు నిలబెట్టి బీసీల సత్తా చాటుతామని శ్రీనివాస్ సాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సాగర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, విశ్రాంత డిఇఓ విజయ్ కుమార్ ,రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, జిల్లా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డీకే నాయి, రజక సంఘం పాలమూరు అధ్యక్షుడు దుర్గేష్, పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, సెక్రటరీ మల్లేపల్లి నరసింహులు, బీసీ సమాజ్ బూత్పూర్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, తెలంగాణ ఉద్యమ కారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శివన్న, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రవి ముదిరాజ్, బీసీ కుల సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు పిల్లి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గొల్ల ఆంజనేయులు, బాలరాజు, సుధాకర్, చంద్రమౌళి,వీరప్ప, భాస్కర్,నాగప్ప,ఆంజనేయులు, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు..

# పోస్టల్ ఉద్యోగులను సన్మానించిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

రామగుండం అక్టోబర్ 10,( నిజం న్యూస్) జాతీయ తపాలా దినోత్సవం పురస్కరించుకొని, పోచారం మున్సిపాలిటీ పరిధిలో..వెంకటాద్రి టౌన్ షిప్ పోస్ట్ ఆఫీస్ లో పని చేస్తున్న బిపిఎం నంద కిషోర్, పోస్ట్ మెన్ లు జితేందర్,సౌజన్య లకు ఎండనక,వాననక ప్రతి క్షణం ప్రజలకు సమాచారం అందిస్తున్న వీరిని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో.. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, దాదాపు150 సంవత్సరాల నుంచి ఇండియా పోస్టల్ శాఖ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని,ముందుకు కొనసాగుతుంది.లక్షలాది మంది ఉద్యోగాలు కల్పిస్తూ ప్రజలకు ఉత్తరాలు చేరవేయడం కాకుండా,పొదుపు,భీమా




సౌకర్యాలు కల్పిస్తుంది.పాస్ పోర్ట్, ఆధార్ కార్డ్ సేవలు,లైఫ్ సర్టిఫికేట్,స్పీడ్ పోస్ట్, లాజిస్టిక్ సేవలు అందిస్తుంది. ప్రైవేట్ కొరియర్ సర్వీసుల కంటే తక్కువ ధరకు పార్సిల్స్, అందించడంలో..తపాలా ఉ ద్యోగుల సేవల అనిర్వచనీయం.కావున తపాలా ఉద్యోగులను గౌరవించడం,వారికి సముచిత స్థానం కల్పించడం ప్రజల బాధ్యత గుర్తించాలని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో.. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,ఎం.రాజనర్సు,సర్జిత్ సింగ్,బంగారి మల్లయ్య,సత్యనారాయణ,ప్రతాప్ సింగ్,రామిరెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ చేతుల మీదుగా క్రీడా సామగ్రి పంపిణీ

**- క్రీడలు యువతకు మానసిక, శారీరక ఆరోగ్యం: వసంత శ్రీనివాస్**

ఏటూరునాగారం అక్టోబర్ 10(నిజం న్యూస్): ఏటూరు నాగారం మండలం లోని శంకరాజుపల్లి గ్రామంలోని వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆయన వారికి శుక్రవారం వాలీబాల్, నెట్‌ను అందజేశారు. మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కుంజా సూర్య సూచనల మేరకు వసంత శ్రీనివాస్ ఈ క్రీడా సామగ్రిని అందజేశారు. అనంతరం క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. "క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. క్రీడలు జట్టు స్ఫూర్తిని, సహకారాన్ని నేర్పుతాయి. యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొంటే వారి భవిష్యత్తు మెరుగవుతుంది. క్రీడలు ఒత్తిడిని తగ్గిస్తాయి, ఆత్మవిశ్వాసాన్ని



పెంచుతాయి" అని అన్నారు. గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని ఆయన యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాటి నీలాద్రి, పొలం వెంకటేష్, గడబోయిన రంజిత్, అత్కూరి నేతాజీ, గడిగా శ్రీకాంత్, తోలేం అర్జున్, గోడు ముకుందరరావు, పొలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు నిర్వహించాలి,

**- సమాచార హక్కు చట్టం అమలు ప్రతి ఒక్కరి బాధ్యత,**
**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్.**

మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, అక్టోబర్, 10(నిజం న్యూస్)శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధ్యక్షతన దీపావళి పండుగ, సమాచార హక్కు చట్టం అమలు పై రెవెన్యూ డివిజనల్ అధికారులు, డి.ఎస్.పి తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు సంబంధిత అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సూచించిన ప్రకారం టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత దుకాణదారులకు తగిన రక్షణలు పాటిస్తూ టపాసులను జాగ్రత్తగా అమ్మకాలు కొనసాగించాలని, అమ్మకాలు జరిగే ప్రదేశంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సేఫ్టీ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అమ్మకాల కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు.ప్రజలు టపాసులు కాల్చే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అన్ని విభాగాల



అధికారుల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, మరిపెడ, తొర్రూరు, మహబూబాబాద్ కేసముద్రం, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, స్టేషన్ హౌస్ ఫైర్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ అనంతారం పాఠశాలకు స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారిచే ఎన్‌ఎంఎంఎస్ బుక్స్ అందజేత...!!

మహబూబాబాద్,అక్టోబర్, 10, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా మరియు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ అనంతారం పాఠశాల నందు ఎన్.ఎం.ఎం.ఎస్ రాయబోయే ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను అందించడం జరిగింది .ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ జి .ఉపేందర్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణ మూర్తి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, అటువంటి ఉద్దేశంతో ఈ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని ,ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ వరకు ప్రతి సంవత్సరం 12000 చొప్పున స్కాలర్ షిప్ వస్తుందని ,కావున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని పేర్కొనడం జరిగింది. పూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామ సహాయం శ్రీధర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థిని విద్యార్థులు ఉన్నత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉద్దేశంతో స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించడం జరిగింది అందులో



భాగంగా విద్యార్థిని విద్యార్థుల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను మరియు వారికి కావాల్సిన కనీస సౌకర్యాలను అందిస్తున్నామని దాని ద్వారా విద్యార్థిని విద్యార్థులు ఎందరో పూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సేవలను పొంది ఉన్నత స్థాయిలో ఉన్నారని అదే విధంగా ఈ విద్యార్థిని విద్యార్థులు కూడా ఉన్నత స్థాయిలోకి చేరుకోవాలని సంకల్పంతో అందజేయడం జరిగిందని దానిని విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మరియు స్ఫూర్తి రూరల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు రామ సహాయం శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు యాకుబ్, శ్రీనివాస్ మరియువిద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో తల్లిబిడ్డల ఆరోగ్యం అవగాహన కార్యక్రమం

ఆలేరు అక్టోబర్ 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో పోషణ మాసం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీమంతాలు మరియు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి సీడీపీఓ రేఖల స్వరాజ్యం ప్రధాన అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి కుటుంబం పోషకాహారంపై శ్రద్ధ వహించాలి.ఆరోగ్యకరమైన తరం కోసం సమతుల్య ఆహారం అత్యంత అవసరం అని పేర్కొన్నారు.అలాగే పోషకాహారం ప్రాముఖ్యత,గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లలో మార్పులు మరియు చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించుకోవాలనే అవసరం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమా రాణి,రమణ కుమారి, జంగమ్మ,జ్యోతి,అంగన్వాడీ టీచర్లు మరియు తల్లులు పాల్గొన్నారు.



# బీసీ మనోభావాలు దెబ్బతీసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఏటూరు నాగారం అక్టోబర్ 10(నిజం న్యూస్)ఏటూరునాగారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి గారు మాట్లాడుతూ ఇన్నాళ్లు పాటు అడ్డగోలు విధానాలతో 42 శాతం హామీ తుంగలో తొక్కింది కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను దారుణంగా మోసం చేసింది న్యాయస్థానంలో నిలబడని జి ఓ లతో మభ్య పెట్టారు దీనివలన బీసీ రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు స్టే చేయడం జరిగినది ప్రజలలో కాంగ్రెస్కు ఉన్న వ్యతిరేకతను ఎదుర్కోలేక ఎన్నికల వాయిదా కోసం బీసీ రిజర్వేషన్లు అనే అంశాన్ని వాడుకోవడం జరిగినది బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఆయన తెలిపారు వినుకొల్లు చక్రవర్తి మండల అధ్యక్షులు ఏటూరునాగారం.



# బీసీల రిజర్వేషన్ను అడ్డుకున్న రిజర్వేషన్ వ్యతిరేక శక్తుల, దిష్టిబొమ్మను దహనం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 10(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద,బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి పిలుపుమేరకు,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ను అడ్డుకున్న రిజర్వేషన్ వ్యతిరేక శక్తుల,దిష్టిబొమ్మను దహనం చేసే "నిరసన"కార్యక్రమాన్ని చేపట్టడంతో,అక్కడికి పోలీసులు వచ్చి నిరసన కార్యక్రమాన్ని అడిసెంబర్ వారు అడ్డుకోవడం జరిగింది. కొద్దిసేపు తోపులాట మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. బీసీ నాయకులకు పోలీసులకు మధ్యన కొంత వాగ్వివాదం కూడా ఏర్పడింది.అనంతరం,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో శాసనసభలో చట్టం చేసి,స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతంతో, ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించ వలసి ఉండగా,కొందరు రిజర్వేషన్ వ్యతిరేక శక్తులు..బీసీల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకొనే,దురుద్దేశంతో హైకోర్టుకు,సుప్రీంకోర్టుకు వెళ్లడం,బీసీల 42 శాతం రిజర్వేషన్లను ఆపివేసి. స్థానిక ఎన్నికలను నిలిపి వేయడం తో జిల్లా కమిటీ



ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్,గాజుల క్రాంతి కుమార్,తుర్కపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్,వడిచర్ల కృష్ణ యాదవ్,నాయకుడు పిట్టల బాలరాజ్ ముదిరాజ్,సిరికొండ శివకుమార్ రజక,రత్నరాజు వంజరి,రామకృష్ణ యాదవ్,తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణ కేంద్రంలో సీఐ రమేష్ జన్మదిన వేడుకలు





**- యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి.అవేస్ చిస్తి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 10(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ సిఐ రమేష్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థలో చైర్మన్ ఎండి అవేస్ చిస్తి గారి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి జిల్లా గ్రంధాలయ సంస్థకు సంబంధించిన శాంతి భద్రతల సమస్యను గ్రంధాల సంస్థ పరిసర ప్రాంతాల్లో ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అనుమతులు లేని అద్దాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవడం కోసం సిఐతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి అవేస్ చిస్తి గారు మాట్లాడుతూ పట్టణ సీఐ రమేష్ గారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమని, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసర ప్రాంతాలను పునరుద్ధరించడం నూతనంగా తయారు చేయడం పట్టణ ప్రజల ఫిర్యాదులు సమస్యలపై వెంటనే స్పందించడం అభినందనీయమని వారి పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు మునుముందు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు,గుర్రాల శ్రీనివాస్,ఎండి.లయక్ అహ్మద్,ఎండి.సలావుద్దీన్,తాడూరి నరసింహ,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్,పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు,హీరేకార్ రమేష్,కేకేఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి,వడిచర్ల శరత్ యాదవ్,జాలిగం శివ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..!

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్10:నిజం చెపుతాం (మహేష్):- యాదాద్రి భువనగిరి జిల్లా,భూదాన్ పోచంపల్లి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఈరోజు ఇంద్రియాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పావిరాల మహేందర్ లత యాదవ్, బలరాం యాదవ్, దయాకర్ యాదవ్, శ్రీను యాదవ్,బందారపు రాజశేఖర్ గౌడ్, కందాల వంశీ సహా పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు..



# బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించేంత వరకు కొట్లాడుతాం

**- విద్యాసంస్థలు బంద్ చేసిన బీసీ సంఘం నాయకులు**

ఆత్మకూర్ (ఎం) అక్టోబర్ 10(నిజం చెపుతాం) బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించే జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా బీసీ సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పల్లెర్ల గ్రామంలో బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతం అయింది.విద్యా సంస్థలు మూసివేశారు.బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని,బీసీల రాజకీయ రిజర్వేషన్ల కోసం పార్టీలకతీతంగా బీసీలు రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాన్ని ఏర్పాటు చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ సంఘం మండల నాయకులు మంగ శ్రీనివాస్ బీసీ



సంఘం విద్యార్థి నాయకులు లోడి నరేష్, లోడి మణికాంత్, తండ గోపినాథ్, పొనగాని శేఖర్, ఎస్కె హాఫీజ్,లోడి చక్రిదర్, లోడి మనోజ్, వంగపల్లి అరుణ్, తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సహాయం

**- నిరుపేదలకు అండగా కొప్పుల హరిదీప్ రెడ్డి**

ఆత్మకూర్(ఎం)అక్టోబర్ 10(నిజం చెపుతాం) పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సుంకరి అంతమ్మ అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య ,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, అల్లంశెట్టి పరశురాములు, కొత్తపల్లి నరసయ్య, సుంకరి అంజయ్య, ,సుబ్బురు కనకయ్య, సుంకరి పరుశు రాములు,సుంకరి పరుశురాములు ఏనుగు వెంకట్ రెడ్డి, ఆకుల వెంకయ్య ముత్తినేని సత్యనారాయణ లక్కర్సు శంకరయ్య, బూడిద నరసింహ,కొత్తపెల్లి యాదగిరి, కొత్తపెల్లి కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం తగ్గినా రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తాం

## -బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజపేట,అక్టోబర్10 (నిజంచెపుతాం) బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ కూడలిలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న బీసీ లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పై హైకోర్టు విధించిన స్టే ను ఎత్తివేసేందుకు సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఒక్క శాతం తగ్గినా రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామన్నారు. కోర్టులను అడ్డం పెట్టుకొని బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని కుట్రలు పన్నితే బీసీల అగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని రిజర్వేషన్ వ్యతిరేక వర్గాలకు ఆయన హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పార్టీలకతీతంగా బీసీలంతా ఏకం కావలసిన అవసరం ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్,బీజేపీ నేతలు దాచేపల్లి రాజు, సూరారం వెంకటేష్, చిగుళ్ల బీరయ్య, కాకల్లా నవీన్, కాంగ్రెస్ పార్టీ నేతలు గౌర బక్కయ్య అఖిలపక్ష నేతలు బొంగోని ఉప్పలయ్య,గుర్రం నరసింహులు,ఏమ్మ భాస్కర్,బిర్రు లవన్,గజ్జల రాజు,పాండవుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానం ఆదాయ వ్యయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి





## -దేవాలయఅధికారులు,అర్చకుల విదేశీ యాత్రలపై పూర్తిస్థాయి విచారణ చేయాలి

## -బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ డిమాండ్

యాదగిరిగుట్ట,అక్టోబర్10(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఉద్యోగులు, అర్చకులు రెండు దఫాలుగా స్వామి వారి కళ్యాణం నిమిత్తం విదేశాలకు వెళ్లడంతో దేవస్థానం పరిపాలన కుంటుపడిందని బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. యాదగిరిగుట్టలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..డీఈవో,ఏఈవో స్థాయి అధికారులు సుమారు 40 రోజులు విదేశాలకు వెళ్లడం వలన భక్తుల సౌకర్యాలు దేవుడెరుగు అనే విధంగా మారిందని అన్నారు దేవస్థానంలో మరో డీఈవో ఉన్న కూడా ఏఈఓ కు దేవస్థాన బాధ్యతలు అప్పచెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఏ దేవాలయం ఉద్యోగస్తులు కూడా విదేశాలకు వెళ్లడం లేదని మరి యాదగిరిగుట్ట దేవస్థానం నుండి ఉద్యోగస్తులు అర్చకులు ఎందుకు విదేశాలకు వెళ్తున్నారు.దీని వెనుక ఆంతర్యం ఏమిటో తెలియజేయాలని, అలాగే అక్కడ వచ్చినటువంటి ఆదాయం ,వ్యయాల మీద శ్వేత పత్రం విడుదల చేసి ప్రతిరోజు దేవస్థానం యొక్క ఆదాయం రాత్రి చెప్పున్నట్టుగానే వీళ్లు విదేశాలు నుండి వచ్చినటువంటి ఆదాయ వివరాలు బహిరంగపరచాలని,స్వార్థం కోసం అధికారులు విహారయాత్రకు వెళ్తున్నారా? లేక దేవస్థానానికి ఆదాయం సమకూర్చేందుకు వెళ్తున్నారా అనే అనుమానం వస్తుందన్నారు.దీనిపైన దేవాదాయ కమిషన్, ఈఓ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో చట్టం చేయాలి

## -గవర్నర్ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించకుండా బీసీ బిల్లుపై వెంటనే సంతకం చేయాలి...

## -రాస్తారోకో సందర్భంగా బీసీ సంఘాలు,పలు రాజకీయ పార్టీల డిమాండ్



వలిగొండ అక్టోబర్ 10 (నిజం చెపుతాం)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినజీవో 9 పై హైకోర్టు స్టే విధించడం వెనక బిజెపి, ఆర్ఎస్ఎస్ ల కుట్ర దాగి ఉందని వెంటనే పార్లమెంట్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండలో బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, బీఎస్పీ, టిడిపి పార్టీలు మద్దతుగా పాల్గొన్నాయి.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చి అన్ని పార్టీల మద్దతుతో పార్లమెంటు మరియు గవర్నర్ ఆమోదానికి పంపించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా వ్యవహరిస్తున్న గవర్నర్ బిల్లుపై సంతకం చేయకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా అడ్డుకోవడం జరిగిందని ఈ విషయాన్ని మొత్తం సమాజం అర్థం చేసుకోవాలన్నారు. ఒకవైపు బిజెపి అసెంబ్లీలో బీసీల బిల్లుకు మద్దతునిస్తూనే మరోవైపున ఆర్ఎస్ఎస్ కనుసనల్లో కొనసాగుతున్న కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వం బిసి బిల్లుకు ఆమోదం లభించకుండా పార్లమెంట్లో చట్టం చేయకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. బిజెపి ద్వంద వైఖరిని బీసీ ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఇద్దరు తెలంగాణ బిజెపి ఎంపీలతో పాటు మొత్తం ఎనిమిది మంది ఎంపీలు బీసీ 42 శాతం బిల్లుపై పార్లమెంట్లో కనీసం మాట్లాడకుండా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బిజెపి ఎంపీలు కాంగ్రెస్ 8 మంది ఎంపీలతో కలిసి పార్లమెంట్లో ఆందోళన చేయాలని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీ బిల్లుకు ఆమోదం తీసుకొచ్చే చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటాన్ని గ్రామ గ్రామాన విస్తరింప చేయాలని బీసీ ప్రజలందరినీ ఐక్యం చేసి 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం మరో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, బిఎస్పి జిల్లా నాయకులు గుండు కృష్ణ గౌడ్, తెలుగుదేశం మండల అధ్యక్షులు గంగాపురం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, మండల నాయకులు చెరుకు శివయ్య, చిలుగురి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, పల్లెర్ల రామచందర్ ,గర్దాసు నరసింహ, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి, బత్తిని రవీందర్, పలు బీసీ సంఘాల నాయకులు బత్తిని లింగయ్య, కొండూరు భాస్కర్, కాసుల పెద్దులు, బొడిగె బ్రహ్మయ్య, లింగస్వామి, బత్తిని నగేష్, గంగాపురం బుచ్చిబాబు, గర్దాసు మనోహర్, సుద్దాల సాయికుమార్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకర్ ఆరుట్ల లింగస్వామి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్10,(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ వార్త మిర్రర్ విలేఖరి అరుట్ల లింగస్వామి జన్మదినం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం సంస్థాన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సింగం కృష్ణ లింగస్వామి తో కేక్ కట్ చేయించు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగస్వామి పత్రికా రంగంలో ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వాడిదిగా ఉంటూ నిజాలు నిర్భయంగా రాస్తూ తనదైన శైలిలో పత్రికా రంగంలో ముందుకు వెళుతున్నారని ఆయన సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో పత్రికా విలేఖరి బోయ అనిల్,చెవ్వగొని రమేష్ గౌడ్,దువ్వ నవీన్ కుమార్,తదితరులు, పాల్గొన్నారు.



# మానసిక ఆరోగ్యం ముఖ్యం

కాకినాడ, అక్టోబర్ 10 (నిజం ప్రతినిధి): మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలంటే మానసిక ఆరోగ్యం ముఖ్యమని మానసిక విశ్లేషకులు ఏపీజే విను పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక వ్యాధి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రపంచీకరణ నేపథ్యంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవడంతో మానసిక ఒత్తిడి పెరిగిందన్నారు. మానసిక సమస్యలలో మహిళల కన్నా పురుషులు అధికమన్నారు. ప్రతి నలుగురిలో ఒకరు మానసిక సమస్యలతో బాధపడుతున్నార న్నారు. మానసిక సమస్యకు భయమే ప్రధాన కారణమన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకోకుండా ఉంటే విరోధాలు నిరోధించవచ్చన్నారు. ఉన్నదాంట్లో సంతృప్తికరంగా ఉంటూ అంతా మనమంచికే అని భావిస్తే మానసిక ఒత్తిడి ఉండదన్నారు. అదేవిధంగా క్షమాగుణం కలిగి ఉండాలన్నారు. మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు నిత్యం వ్యాయామం, యోగా ,ధ్యానం, ఆధ్యాత్మిక భావాన్ని పెంచుకోవడం ద్వారా ఒత్తిడిని దూరం చేయవచ్చని విను



తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో వినును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, రాజా, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన సదస్సు

కాకినాడ, అక్టోబర్ 10 (నిజం ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి మరింత మందికి లబ్ధి చేకూరే విధంగా అధికారులు కృషి చేయాలని కాకినాడ పార్లమెంటు సభ్యులు, దిశ(జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) చైర్ పర్సన్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో దిశ సమావేశం చైర్పర్సన్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రటరీ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ , పేరాబత్తుల రాజశేఖరం, ట్రైని కలెక్టర్ మనీషా , వివిధ మండలాల ఎంపీపీలు, దిశ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు, సమన్వయం, పర్యవేక్షణకు దిశ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సభకు వివరించారు. అనంతరం నిర్దేశించిన ఎజెండాలోని ప్రధానాంశాలైన బ్యాంకింగ్ కి సంబంధించి పీఎంఈజీపీ, పీఎంఎంవై, ముద్రా వంటి పథకాలు, వైద్యారోగ్యం శాఖ కింద జాతీయ ఆరోగ్య పథకం, జనని సురక్ష యోజన, ప్రధానమంత్రి మాతృ వందన, సార్వత్రిక ఆరోగ్య పరీక్షలు, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం, రక్తహీనత నిర్మూలన, జాతీయ పట్టణ ఆరోగ్య పథకం, శిశు సంరక్షణ కేంద్రాలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి ద్వారా దీన దయాల్ ఉపాధ్యాయ- గ్రామీణ కౌశల్ యోజన, పింఛన్లు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కింద అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, సమగ్ర బాలల




పరిరక్షణ పథకం, మిషన్ శక్తి, బేటీ బచావో బేటి పడావో, పశు సంవర్ధక శాఖ ద్వారా నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, రాష్ట్రీయ గోకుల్ మిషన్, పాఠశాల విద్యాశాఖ కింద అటల్ టింకరింగ్ ల్యాబ్స్, వ్యవసాయం, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ కింద అమలవుతున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, పీఎం కిసాన్ కార్డులు, భూసార పరీక్ష కేంద్రాలు, పరిశ్రమలు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పీఎం విశ్వకర్మ యోజన, స్కిల్ డెవలప్మెంట్ కింద జిల్లాలో చేపట్టిన వివిధ శిక్షణలపై, కాకినాడ స్మార్ట్ సిటీ పనులు, పీఎం సూర్య ఘర్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు కనుగుణంగా ప్రస్తుత ప్రగతిని ఈ సందర్భంగా సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వీవీవీఎస్.లక్ష్మణరావు, ఏవో ఎం.బుజ్జిబాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## -వాసంశెట్టి సత్యం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... అక్టోబర్ 10.. నిజం చెపుతాం న్యూస్.. సోలార్ విద్యుత్ ద్వారా వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, పి యం సూర్యఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం అన్నారు. స్థానిక చింతపల్లి సూరన్న నగర్లో పీఎం సూర్య ఘర్ పథకం కింద పొనగల దానియేలు గృహానికి ఏర్పాటుచేసిన సోలార్ ప్యానెల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ద్వారా విద్యుత్ ప్రతి ఇంటికి అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒక కిలో వాట్ అయితే రూ.30 వేలు, రెండు కిలోవాట్ల విద్యుత్ కు రూ.50 వేలు మూడో కిలోవాట్ల విద్యుత్తు కు రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నాయని చెప్పారు. దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రూ.20 వేలు, ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీలను అందిస్తుందని, ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఇళ్లపై సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకోవడంతో కాలుష్య నివారణ కూడా జరుగుతుందన్నారు. ఒక యూనిట్ కు రూ.2.90 పైసలు వినియోగ దారులకు విద్యుత్ శాఖ చెల్లిస్తుందని చెప్పారు.



ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయంలో సైతం సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచుకోవాలని తెలిపారు. అలాగే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు రామచంద్రపురంలోని పలు వార్డుల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రోడ్లు డ్రైన్లు నిర్మాణం కోసం పలు వార్డుల్లో పర్యటించి ఒక నివేదిక తయారుచేసి అందిస్తామన్నారు. ఈ నివేదిక ద్వారా అభివృద్ధి పనులుకు నిధులు మంజూరు చేసేందుకు మంత్రి సుభాష్ కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కవలా నానాజీ, కంచుమర్తి బాబురావు, యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాల్లో యోగానంద్ విద్యార్థుల ప్రతిభ

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) అక్టోబర్ 10: జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో కాకినాడ వివేకానందపార్కు ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలో 84పాఠశాలు, కళాశాలల నుంచి 628మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో కాకినాడ తిలక్ వీధిలోని యోగానంద్ హైస్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థినులతోపాటు ముగ్గురు విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ టి.వి.రవీంద్ర విజేతలను అభినందించారు. పోటీల్లో విజేతలను కోరంగి మడఅడవులకు సందర్శనకు తీసుకెళ్లడంతోపాటు జిల్లా




అటవీశాఖాధికారి ఎన్.రామచంద్రరావు చేతులమీదుగా మెమెంటో, సర్టిఫికెట్ అందజేసినట్టు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమార్, అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయవరం బాణాసంచా మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రాయవరం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 10..నిజం చెపుతాం న్యూస్..డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరంఫైర్ వర్క్స్ కేంద్రంలో బుధవారం సంభవించిన అగ్నిప్రమాదం అత్యంత విషాదకరమని ప్రజా సంఘాల నాయకులు ఐ.ఎఫ్.టీ.యూ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకుడు వెంటపల్లి భీమ శంకరం తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు రామచంద్రపురం లో మాట్లాడుతూ...రాయవరం శ్రీ గణపతి ఫైర్ వర్క్స్లో సుమారు 50 మంది వర్కర్లు పనిచేస్తుండగా, ఆ రోజు 30 మంది మాత్రమే డ్యూటీకి వచ్చినట్టు సమాచారం ఉందని అన్నారు.

# బాణాసంచా మృతుల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రజా సంఘాల డిమాండ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రాయవరం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 10..నిజం చెపుతాం న్యూస్.. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరంఫైర్ వర్క్స్ కేంద్రంలో బుధవారం సంభవించిన అగ్నిప్రమాదం అత్యంత విషాదకరమని ప్రజా సంఘాల నాయకులు ఐ.ఎఫ్.టీ.యూ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఎ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకుడు వెంటపల్లి భీమ శంకరం తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు రామచంద్రపురం లో మాట్లాడుతూ...రాయవరం శ్రీ గణపతి ఫైర్ వర్క్స్లో సుమారు 50 మంది వర్కర్లు పనిచేస్తుండగా, ఆ రోజు 30 మంది మాత్రమే డ్యూటీకి వచ్చినట్టు సమాచారం ఉందని అన్నారు.భోజన విరామ సమయంలో ప్రమాదం సంభవించడంతో మరణాల సంఖ్య కొంత తగ్గిందని అయినప్పటికీ, నీటి వనరులు సకాలంలో అందుబాటులో లేకపోవడం, అగ్నిమాపక చర్యల్లో నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం తీవ్రరూపం దాల్చిందని వారు అభిప్రాయపడ్డారు.ఇప్పటి వరకు 8 మంది కార్మికులు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని, మిలిగిన వారు తీవ్ర గాయాల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే రెవెన్యూ, అగ్నిమాపక, పరిశ్రమల, కార్మిక శాఖలు నిరంతర పర్యవేక్షణ చేయాలి. భద్రతా ప్రమాణాలు పాటించని యజమానులు, తనిఖీల్లో నిర్లక్ష్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.అలాగే, రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత సంఘటన స్థలాన్ని సందర్శించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి నష్టపరిహారం ప్రకటించకపోవడం విచారకరమని తెలిపారు. శనివారం బాధిత కుటుంబాలను ప్రజా సంఘాల ప్రతినిధులు పరామర్శించనున్నట్లు వారు ప్రకటించారు.మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని,. గాయపడిన వారికి ప్రభుత్వం ద్వారా అత్యుత్తమ వైద్యం అందించాలని క్షతగాత్రుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు.రాయవరం మండలంలోని అన్ని ఫైర్ వర్క్స్ యూనిట్లను తక్షణం తనిఖీ చేసి, భద్రతా ప్రమాణాలపై సమీక్ష చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ శ్రీశైలం నేషనల్ హైవే 765 రహదారి అధికారుల నిర్లక్ష్యం

**-డిండి పిసల్ బండ చౌరస్తాలో ఒకవైపుకు ఒరిగి ప్రమాదకారముగా వున్న టెలిఫోన్ స్తంభం.**
**దీనికి బాధ్యులెవరు?**
**- డిండి పట్టణ ప్రజలు.**



డిండి అక్టోబర్ 10 నిజంచెపుతాం:డిండి మండల కేంద్రంలో (పిసల్ బండ) రాజీవ్ చౌక్ వద్ద డివైడర్ మధ్యన ఉన్న టెలిఫోన్ స్తంభం ఒకవైపు ఒరిగి రోడ్డు పైన పడే విధానంగా వుంది . ఇది హైవే అధికారుల నిర్లక్ష్యనికి రహదారి వెంబడి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రతి రోజు ప్రయాణించే వాహనాలకు, ప్రజల ప్రాణాలతో చెలగాటము ఆడుతూ ఎవరికీ పట్టనట్లు ఏమి ఎరగనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.ఈ మార్గం గుండా కొన్ని వందల వాహనాలు రోజు ప్రయాణం చేస్తుంటాయి. అయినా అధికారులకు ఏమి ఎరగనట్లు వ్యవహరిస్తున్నారని,ఏదైనా ప్రమాదాలు జరిగితే దీనికి భాధ్యులు ఎవరని ? ప్రజలు అధికారులనుప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు,రోడ్డు సిబ్బంది స్పందించి స్థంభాన్ని తొలగించి ప్రమాదాలు జరగకుండా చూస్తారని డిండి పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**- సంఘం అభివృద్ధికై కృషి చేస్తా: గంజి వెంకటేశ్వర్లు**



వలిగొండ అక్టోబర్ 10 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో నూతన పద్మశాలి సంఘం పట్టణ కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం శివ సాయి ఫంక్షన్ హాల్లో పద్మశాలి కులస్తులు సమక్షంలో ఘనంగా జరిగినది. గౌరవ అధ్యక్షులుగా సాయిని యాదగిరి, అధ్యక్షులుగా గంజి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు దొంత శ్యామ్ సుందర్, కందగట్ల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి రచ్చ సంతోష్, కోశాధికారి నామాల జగన్మోహన్, సహాయ కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, సంస్కృతిక కార్యదర్శి యలగందుల లెనిన్, డైరెక్టర్లు పెండెం విగ్నేష్, గంజి ఉపేందర్, గర్దాస్ మనోహర్, బడుగు లింగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల అభివృద్ధికి కృషి చేస్తానని కుల పెద్దలందరికీ కృతజ్ఞతలు జేస్తూ నాకు ఇచ్చిన బాధ్యతను నిస్వార్థంగా, సమర్థవంతంగా నిర్వహిస్తానని వలిగొండ పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ గంజి నారాయణ, దొంత శంకరయ్య, ఐటి పాముల ప్రభాకర్, ఐటిపాముల కుమార్, గంజి బాలనరసింహ, గర్దాసు నరసింహ, మిరియాల భాస్కరు రాపోలు శ్రీను, మిర్యాల వెంకటేశం, వంగరి రమేష్, మిరియాల శీను, రచ్చ మధు, రాపోలు సుధాకర్, పారుపల్లి నరసింహ, మార్కండే అసోసియేషన్ సభ్యులు యువజన సంఘం సభ్యులు, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# ఆదార్ కేంద్రాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి

చందుర్తి అక్టోబర్ 10 (నిజం న్యూస్): ప్రాథమిక పాఠశాల సనుగులలో నిర్వహిస్తున్న ఆదార్ నమోదు కేంద్రాన్ని మండల విద్యాధికారి వినయ కుమార్ సందర్శించి జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. పరిసర గ్రామాల బడి పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఇంతవరకు వంద పైన అప్డేషన్ లు అయ్యాయని ఇంకా ఎవరైనా పిల్లలు తమ ఆదార్ ని నమోదు చేసుకోకపోయినా, నవీకరణ చేసుకోకపోయినా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, సి.ఆర్.పి ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో యువత వ్యక్తిగత ఫోటోలు పెడతా అని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలింపు



చందుర్తి అక్టోబర్ 10(నిజం న్యూస్): వివరాలకు వెళితే చందుర్తి మండలం లో ఒక యువతిని అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర వేణు తండ్రి గంగయ్య 31 సంవత్సరాలు, కులం యాదవ్, తన స్నేహితుడు అదే గ్రామానికి చెందిన పోలే ప్రశాంత్ తండ్రి రాజమల్లయ్య (29) కుర్మ, అతని వద్ద నుండి ఆ యువతి యొక్క వ్యక్తిగత ఫోటోలు తీసుకొని వాటి ద్వారా ఆ యువతికి ఇంస్టాగ్రామ్ లో ఒక ఫేక్ ఐడి క్రియేట్ చేసి నిందితుడు మెసేజ్లు చేస్తూ 5,00,000/ రూపాయలు డిమాండ్ చేస్తూ ఇవ్వకపోతే ఆ యువతి యొక్క వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తాను అని బెదిరిస్తున్నాడు అని, షి టీమ్, ను చందుర్తి పోలీస్ వారిని సంప్రదించగా అతనిని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చాకచక్యంగా శుక్రవారం రోజు మధ్యాహ్నం పట్టుకుని రిమాండ్ కు తరలించనైనది. ఈ విషయమై యువత తమ వ్యక్తిగత ఫోటోలు ఎవరికి ఇవ్వవద్దు అంటూ సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలి అని సీఐ జి.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సీఐ వెంకటేశ్వర్లు వెంట ఎస్సై రమేష్, చందుర్తి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ సనుగుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాధికారి ఎం. వినయ్ కుమార్



చందుర్తి అక్టోబర్ 10(నిజం న్యూస్): శుక్రవారం రోజున చందుర్తి మండల విద్యాధికారి జెడ్ పి హెచ్ ఎస్ సనుగుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరవ తరగతి గణితం బోధిస్తున్న తరగతిని పరిశీలించారు. తరగతి సామర్థ్యాలు బోధిస్తున్న తరగతి మరియు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగం గురించి తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయుడు అంబటి శంకర్ ని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం మధ్యాహ్నం భోజన పనితీరును, ప్రతిరోజు అనుసరిస్తున్న మెనూను పరిశీలించి తగిన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ సత్యనారాయణ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి..

**- రాకేష్,తన్వీర్ ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**
**- రాకేష్, తన్వీర్ యువకుల ఆధ్వర్యంలో దాదాపు 40 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రతిపక్షాలకు వార్డు సభ్యుడు గెలిచేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా మనం కష్టపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రం నుంచి రాకేష్, తన్వీర్ యువకుల ఆధ్వర్యంలో దాదాపు 40 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల తెరాస పాలనలో యువకుల భవిష్యత్తు ఒక ప్రశ్నార్థకంగా మారిందని ప్రతి నిరుద్యోగి తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నాడని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.నేడు ఇందిరమ్మ రాజ్యంలో యువకులకు ఉద్యోగ కల్పన, నోటిఫికేషన్లు,ఫీజు రియంబర్స్మెంట్ లాంటి అనేక చర్యలు చేపట్టిన నివాళులు పేర్కొన్నారు.కాంగ్రెస్ పథకాలు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరు నచ్చితాము బీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్లో చేరుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, జిల్లా యూత్ అధ్యక్షులు వారికి ఆదిత్య, టైలర్ రవి రియాజ్ ,రాఘవేందర్ , రామాంజనేయులు బుచ్చన్న, వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి మున్సిపాలిటీలో కొత్త వాహనాలు





**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)వనపర్తి మున్సిపాలిటీ సేవలు కోసం దాదాపు కోటి రూపాయల వ్యయంతో కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు ఆటోలు డోజర్లను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన వనపర్తి మున్సిపాలిటీ నుంచి క్యాంపు కార్యాలయం వరకు కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు నడుపుతూ తీసుకొచ్చారు.ఎమ్మెల్యే ట్రాక్టర్ నడుపుతున్న దృశ్యాన్ని చూసిన పట్టణ ప్రజలు అబ్బుర పడిపోయారు.రోడ్డు వెంట నిలబడి ఆశ్చర్యంగా చూశారు.ఈ వాహనాల ప్రారంభ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణా శుభ్రత అవసరం రీత్యా కొనుగోలు చేసిన ఈ వాహనాల సేవలను పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా సమర్థవంతరంగా వినియోగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లెల ఆదిత్య రెడ్డి జన్మదినం..

**-వీరాభిమాని బ్లడ్ తో జిల్లెల ఆదిత్య రెడ్డి చిత్రపటం**
**- ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తమ అధినేత జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ప్రేమ అభిమానంతో గట్టు రాజు గురువారం మహబూబ్ నగర్ రక్తదాన కేంద్రంలో వారి బ్లడ్ తో ఆర్ట్ గీయించి హైదరాబాద్ మినిస్టర్ క్వాటర్స్ లోవనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి కి బహుమతిగా అందజేశారు. వీటికి ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి సంతోషించి,ధన్యవాదాలు తెలిపారు.గట్టు రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగంలో తెలంగాణ రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షునిగా తక్కువ కాలం పని చేసి అధిష్టానం చేత గుర్తింపు పొంది వైద్య విభాగంలో జాతీయ అధ్యక్షునిగా ఎదిగారని తెలిపారు.దేశంలో వైద్య విభాగం, ప్రొఫెషనల్ విభాగంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళుతూ అధిష్టాన మన్ననలు పొందుతున్నారని తెలియజేశారు.ఆదిత్య రెడ్డి రాజకీయ పదవులలో ఉన్నత పదవులు అధిరోహించి, నిరుపేద ప్రజలకు అందుబాటులో ఉంటూ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లాఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ రెడ్డి,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ నాయుడు, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ కు దక్కని నోబెల్ శాంతి బహుమతి

2025 సంవత్సరానికి గాను ప్రకటించిన ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారం తీవ్ర వివాదానికి దారితీసింది. వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడోకు ఈ బహుమతిని ప్రకటించడంపై అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఎంపిక ప్రపంచ శాంతి పట్ల నిబద్ధతను కాకుండా, రాజకీయ పక్షపాతాన్ని ప్రతిబింబిస్తోందని ఘాటుగా విమర్శించింది.ఈ విషయంపై వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు రాయిటర్స్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, "శాంతి కంటే రాజకీయాలకే నోబెల్ కమిటీ పెద్దపీట వేస్తుందని మరోసారి రుజువైంది" అని వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనతో నోబెల్ పురస్కారం ఎంపిక ప్రక్రియపై మరోసారి అంతర్జాతీయంగా చర్చ మొదలైంది.ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు నిరంకుశత్వంలోకి జారుకుంటున్న ప్రస్తుత తరుణంలో, వెనిజులాలో ప్రజాస్వామ్య హక్కుల కోసం మరియా మచాడో చేస్తున్న అలుపెరుగని పోరాటానికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు నోబెల్ కమిటీ తెలిపింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్యానికి శాంతియుత, న్యాయబద్ధమైన మార్పు కోసం ఆమె చేస్తున్న కృషికి ఈ పురస్కారం అందిస్తున్నాం" అని ఓస్లో కేంద్రంగా పనిచేసే నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ పురస్కారం కింద మరియా మచాడోకు 11 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల (సుమారు 1.2 మిలియన్ డాలర్లు) నగదు బహుమతిగా లభించనుంది. ఒకవైపు ప్రజాస్వామ్య పరిరక్షణకు దక్కిన గౌరవంగా కొందరు ప్రశంసిస్తుండగా, మరోవైపు అమెరికా వంటి అగ్రరాజ్యం నుంచి విమర్శలు రావడం గమనార్హం.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు







- విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలి
- శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)మానసికంగా దృఢంగా ఉండాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య మానసిక దినోత్సవం సందర్భంగా మరియు అక్టోబర్ 11 నాడు నిర్వహించుకునే అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం మరియు ఫోక్స్ చట్టం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పట్టికను ఏర్పాటు చేసుకొని చదువుకోవడం వలన మానసికంగా ఒత్తిడికి గురికాకుండా ఉంటారని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య మరియు కళాశాల ప్రధానోపాధ్యాయురాలు హవిళ రాణి పాల్గొన్నారు. అదేవిధంగా జిల్ల కేంద్రంలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాల భవనంలో ఉపాధ్యాయులకు ప్రజ్వల సంస్థ ద్వారా చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని ఉపాధ్యాయులకు పోక్సో చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, పోష్ యాక్ట్ మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి తెలియజేశారు. మరియు జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు లీగలే ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాలయ్య, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కృష్ణయ్య మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రఘు ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆస్పత్రిలోని ట్రైనింగ్ పొందుతున్న వివిధ రకాల సిబ్బందికి మెంటల్ యాక్ట్ మీద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ పుష్పలత, సైకాలజిస్ట్ సారా ఆర్.ఎం.ఓ జావీద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటన



- ప్రేమ్‌నగర్‌లో కలుషిత నీటి సమస్యపై అధికారులకు గట్టిగా సూచనల

అంబర్పేట్: అక్టోబర్ 10( నిజం చెపుతాం )అంబర్‌పేట్ డివిజన్‌లోని ప్రేమ్‌నగర్ కాలనీలో ఇటీవల వెలుగులోకి వచ్చిన కలుషిత మంచినీటి సమస్యపై కార్పొరేటర్ శ్రీ ఇ. విజయ్ కుమార్ గౌడ్ గారు గురువారం ప్రాంతాన్ని సందర్శించారు. ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా, డ్రైనేజ్ పైప్‌లైనులో సమస్యలని గుర్తించేందుకు అధికారులు రోబోటిక్ కెమెరా సాయంతో తనిఖీలు నిర్వహించారు. కాలనీలో కొన్ని రోజులుగా వస్తున్న కలుషిత నీటి వల్ల స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండటాన్ని కార్పొరేటర్ తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "ఇప్పటికే మన ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ ఈ సమస్యను తీసుకుని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చినా, ఇప్పటికీ పనులు ఆలస్యంగా సాగుతున్నాయి. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలి," అని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏ.ఈ ప్రదీప్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అంబర్‌పేట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, హనుమంతు, సంతోష్ చారి మరియు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# లగ్జరీ జ్యువెలరీ మ్యూజియం కలెక్షన్




సోమాజిగూడ, అక్టోబర్ 10(నిజం చెప్తాం): వేగా జువెలర్స్, జూబ్లీ హిల్స్ గర్వంగా ఆవిష్కరిస్తుంది దక్షిణ భారతదేశంలోని తొలి లగ్జరీ జ్యువెలరీ మ్యూజియం కలెక్షన్ ు ఒక అద్భుతమైన ఇన్‌స్టోర్ ఎగ్జిబిషన్, అక్టోబర్ 10 నుండి 18 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రత్యేక ప్రదర్శనలో చూపిస్తూ పోల్‌కీ, డైమండ్, గోల్డ్ మాస్టర్‌పీసెస్ కలెక్షన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఆవిష్కరణ చేసిన వారు: డా. చి. ప్రీతి రెడ్డి %–% మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠం (డీమ్‌డ్ టు బీ యూనివర్సిటీ) ప్రతిభా కుందా %–% ఛైర్‌పర్సన్, %ఖీ×జజ× ఖీూా% హైదరాబాద్ తేజస్వి మదివాడ, మాల్వి మల్హోత్రా, ప్రాంతికా దాస్ %–% నటీమణులు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వేగా ప్రత్యేక ధన్తేరస్ ఆఫర్లు ప్రకటించింది ు ప్రతి ₹1 లక్ష కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం, అలాగే పోల్‌కీ ఆభరణాలపై మేకింగ్ చార్జీలు మరియు వేస్టేజ్ చార్జీలు లేకుండా అందుబాటులో ఉన్నాయి. విశ్వాసం మరియు విలాసం కలిసిన ఈ ప్రదర్శనలో, హైదరాబాదులోని ఆభరణాభిమానులను వేగా ఆహ్వానిస్తోంది.

## చర్మం ఒలిచి చెప్పులు కుట్టించిన

# మీ పాపం పోదు

- రూ. 400 కోట్లు పైగా అక్రమార్జన చేసిన నీవు నేడు బాకీ కార్డులు పట్టుకొని తిరగడం సిగ్గుండాలి
- లక్షల కోట్లు ఖర్చు ఖర్చుపెట్టిన పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టుల నుంచి ఒక సెంటుకు నీరు అందలే
- రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పార్టీ పాలనలో ప్రజలను మోసం చేసి కోట్ల ప్రజాధనాన్ని అక్రమంగా సంపాదన సంపాదించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఎమ్మెల్యేలకు మంత్రులకు తెలంగాణ ప్రజలకు మీ చర్మంతో చెప్పులు కుట్టించిన తప్పులేదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదికలో .పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామ రైతువేదికలో వ్యవసాయ శాఖ తరపున ఏర్పాటు ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే రైతులకు వేరుశనగ విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు అందజేయవలసిన రాయితీ పనిముట్లను, రాయితీ విత్తనాలను, రాయితీ ఎరువులను, రాయితీపై స్పిన్కర్లను, రాయితీపై డ్రిప్ పైపులను, రాయితీపై అందించే యాంత్రికరణ తోపాటు ఇంకా అనేక వాటిని పూర్తిగా బందు పెట్టి కేవలం రైతుబంధు పేరుతో రైతులను మోసం చేసిందని ఆయన విమర్శించారు.వనపర్తి లో భూకబ్జాలు చేసి చెరువు కట్టల పేరున అభివృద్ధి మాటున రూ. 400 కోట్ల రూపాయల అక్రమార్జన చేసిన వ్యక్తులకు బాకీ కార్డులు పట్టుకొని తిరిగే అర్హత ఎక్కడిదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మొదటినుంచి రైతులని ఆదుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వమేనని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలువలు తవ్వి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి నిర్మించిన కాలేశ్వరం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి ఒక్క ఎకరానికి కూడా నేటికి నీళ్లు అందివ్వలేదని ఆయన విమర్శించారు.గతంలో తవ్విన కాలువలతోనే నేటికీ పాలమూరు సస్యశ్యామలంగా ఉందని, కేవలం డబ్బు సంపాదించాలనే నెపంతోనే ప్రాజెక్టులను వాడుకున్నారే తప్ప సాగునీరు అందించిన పాపాన పోలేదన్నారు.నేడు వనపర్తి లో ఓ వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిందని కార్డులు ముద్రించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఈ రాష్ట్రానికి వనపర్తి నియోజకవర్గం వర్గానికి బాకీ పడ్డ నాయకుడే బాకీ కార్డు పట్టుకొని తిరుగుతున్నాడని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.కొత్తగా జిల్లా ఏర్పాటయినాడు నిర్మించుకున్న ఎస్పీ కార్యాలయం మెడికల్ కళాశాల రోడ్ల వెడల్పు లాంటి అనేక పనులు చేసిన కాంట్రాక్టర్లకు దాదాపు 400 కోట్ల రూపాయలు బాకీ పడ్డ సన్నాసులు నేడు బాకీ కార్డులు పట్టుకుని తిరగడం హాస్యాస్పదం అని విమర్శించారు.పెబ్బేరు పట్టణంలో సంత దోచుకునేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తులు, గుమ్మడం గ్రామంలో పాఠశాల పరిసరాల్లో ఉన్న మూడు ఎకరాలను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నించిన నాయకులు నేటికీ ప్రజలకు బాకీ పడి ఉన్నారని ఆ బాకీలు తీర్చి ప్రజల్లో బాకీ కార్డు ప్రదర్శిస్తే సంతోషిస్తామని ఆయన అన్నారు.పాలమూరు బిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదవిలో ఉన్నంతకాలం పాలమూరు అభివృద్ధికి పాటుబడతానని అందుకు కావలసిన నిధులను ప్రతి ఏటా 25 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ మనకందరికీ అండగా ఉందని కాంగ్రెస్ పార్టీ తోనే నేడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీలాంటి అనేక కార్యక్రమాలు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వేరుశనగ పంట సాగు చేసుకునే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.వనపర్తి నియోజకవర్గానికి మొత్తం 2500 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఇందులో మొదటి విడుదల 890 క్వింటాలను నేడు అధికారులు అన్నదాతలకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎన్నికలు ఏ సందర్భంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీని అఖండ విజయం సాధిస్తుందని దగాకో ర్ ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే ప్రసక్తిలో లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి , విజయ వర్ధన్ రెడ్డి , పెబ్బేరు మండల సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు రమేష్ గౌడ్ , పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి, వెంకటస్వామి, నాయకులు రంజిత్ కుమార్ సురేందర్ గౌడ్ యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం రామ్ రెడ్డి, రంజిత్ కుమార్ శ్రీరంగాపురం నాయకులు శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేస్ చేదించిన చిన్నంబావి పోలీసులు..

- పీర్ల సొమ్మును కాజేసి కటకటాల పాలైన ప్రబుద్ధులు
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.
- పీర్లచావిడి దొంగతనం కేసును చేదించిన పోలీసులు
- దొంగతనం చేసిన వ్యక్తే పిర్యాదు చేసిన వైనం





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)

మంత్రాలు, జాతకాలు వంటివి చేసి వచ్చే సంపాదనతో తృప్తి చెందక దేవుళ్ళ సొమ్ము కాజేసి తిరిగి జాతకం చెప్పి తన మహిమతో సొమ్ములు గుర్తించినట్లు ప్రజలను నమ్మించి దగా చేయడానికి కుట్ర చేసిన నిందితులు పోలీసులకు దొరికి పోయారుశుక్రవారం రోజు సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వివరాలు వెల్లడించారు.బెక్కెం గ్రామం చిన్నంబావి మండలంలో తేదీ 7.10.2025 నాడు తెల్లవారుజాము అందాజ 02:30 గంటల సమయం లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పీర్ల దావిడిలో ఉన్న ఇతడి పీర్లు(8), వెండి గొడుగులు (20), ఉయ్యాలలు (08), చైన్లు (04), కంటాలు (10), గుర్రాలు (05) దొంగతనం చేసినారు. వాటి విలువ 2,16,000/- అని దరఖాస్తు రాగా కేసు సి ఆర్ నెంబర్ 107/2025 331(4) 305,217,324(4) బిఎన్ఎస్ నమోదు చేశారు.నేరముచేసిన విధానము:నేరస్తులు తేదీ 21.9.2025 అమావాస్య రోజున మధ్య రాత్రి పీర్ల దావిడి వున్న తాళం తీసి తీసి చెక్కపేటలో కట్టి ఉంచిన పీర్లను మరియు వెండి ఆభరణాలను దొంగిలించి ఫిర్యాదారుడు నేరస్తుడి కారులో పెట్టుకొని, అనంతరం పీర్లదావిడికి తాళం వేసి పాషా అడ్డకల్ మండలం కందూర్ లో ఉన్న తన ఇంటిలో పెట్టుకున్నాడు. మరలవారు దొంగతనం చేసిన విషయము గ్రామస్తులకు ఎవరికి తెలియకపోవడంతో ఎలాగైనా గ్రామస్తులు తెలియజేయాలని తేదీ 7.10.2025 రోజున తెల్లవారుజామున అందాజా రెండున్నర గంటల సమయంలో నేరస్తులు కలిసి తాళం తీసి పీర్ల చావిడిలో వస్తువులను చిందరవందర చేసి సీసీ కెమెరాలు పగలగొట్టి పోలీసు కుక్కలు గుర్తు పట్టకుండా ఉండాలని పీర్లదావిడిమందు ముందే తెచ్చుకున్న కారం పొడిని చల్లి అటు నుంచి ఇంటికి వెళ్ళిపోయి ఎవరికి అనుమానం రాకుండా పీర్ల చావిడర్లో దొంగతనం జరిగిందని పోలీసు వారికి తప్పుడు దరఖాస్తు ఇచ్చినారు.నేరస్తుని పట్టుకున్న విధానం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వెంటనే వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలోప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి పాషా అతని స్నేహితులను మరియు గ్రామంలోని ఇతర పేర్లు పెట్టి వారిని, కొంత మంది గ్రామస్తులను వివిధ కోణాల్లో తమదైన శైలిలో విచారణ చేయగా నేరస్థుడు పాషా పై అనుమానం రాగా వారిని విచారించగా వారు నేరం చేసినట్టు ఒప్పుకోవడం జరిగింది. తరువాత అతని వద్ద దొంగిలించిన సొత్తును స్వాధీనపరుచుకొని, అరెస్టు చేయడమైనది.ఈరోజు రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.నేరస్తుల వివరాలుఎ 1) షామీర్ పాషా ఏ 2) మందాడి శివకృష్ణ ఏ 3) వనమల మురళీధర్ ఎ 4) అనుకలి మహేష్,అందరిది బెక్కెం గ్రామం, చిన్నంబావి మండలం.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, సిసిఎస్ ఎస్సైలు, రామరాజు, జయన్న ,చిన్నంబావి ఎస్సై జగన్ మోహన్, వనపర్తి పట్టణ 2వ ఎస్సై, శశిధర్ , క్లూస్టీం ఎస్సై, రవి సాగర్, పోలీసు సిబ్బందిని ఎస్పీ క్యాష్ రివార్డ్ అందజేసి ప్రత్యేకంగా అబినధించారు.నేరస్తుని నుండి స్వాదీనం చేసుకున్న వెండి ఆభరణాలు,ఇత్తడి పీర్లు,9.310 కిలోల వెండి13.680 కిలోల ఇత్తడిఆల్టో కారు బజాజ్ డిస్కవరీబైక్ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు వనపర్తి సిఐ కృష్ణయ్య చిన్నంబాయి ఎస్సై జగన్మోహన్ సిసిఎస్ ఎస్సైలు, జయన్న, రామరాజు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు నియంత్రణ

- గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నీలం పాండు

కేశంపేట అక్టోబర్ 10 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని బొదనం పల్లి గ్రామంలో సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రణలో ఉంటాయని గ్రామస్తులు అన్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన కాంగ్రెస్ యువ నాయకులు గ్రామ మాజీ ఉప సర్పంచ్ నీల లావణ్య పాండు సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న యువ నాయకుడు ని గ్రామస్తులు అభినందించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలు నియంత్రణలో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎన్నమ్ లింగారెడ్డి, కానిస్టేబుల్ అశోక్ రెడ్డి, వెంకటాపురం బాలరాజ్ ,వెంకటాపురం మల్లేష్, మహేష్, వెంకటాపురం శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, సాయిలు, యాదయ్య,నరసింహ, కృష్ణయ్య,నరసింహ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆర్‌సీఎం రూపాంతరణ యాత్రకు విశేష స్పందన






సోమాజిగూడ, అక్టోబర్ 10(నిజం చెప్తాం): భారతదేశంలో ప్రముఖ డైరెక్ట్ సెల్లింగ్ కంపెనీ ఆర్‌సీఎం తన 25వ వార్షికోత్సవంలో భాగంగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్స్‌కు వచ్చిన ఆర్‌సీఎం రూపాంతరణ యాత్రకు విశేష స్పందన లభించింది. ఆరోగ్యానికి హానికరం కాకుండా ఆరోగ్యాన్ని ప్రోత్సహించే ఆర్‌సీఎం నాణ్యమైన, ఖర్చు తక్కువ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించింది. హైదరాబాద్‌లో యాత్ర ముగియడంతో ఇప్పటికే ఉన్న అసోసియేట్ కొనుగోలుదారులతో సంబంధాలను బలపరచడమే కాకుండా, కొత్త సభ్యులను తన వేగంగా పెరుగుతున్న నెట్‌వర్క్‌లోకి ఆహ్వానించింది. హైదరాబాద్ ప్రజలు యాత్రను ఎంతో ఉత్సాహంతో స్వాగతించారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ సొసైటీ గ్రౌండ్స్‌లో జరిగిన ఈ వేడుకకు వందలాది మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎం మేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ ఛాబ్రా మాట్లాడుతూ ఈ యాత్ర కొత్త జీవనోపాధి అవకాశాలు, స్వయం సమృద్ధి దిశగా మార్గం చూపుతుందన్నారు. ఈ యాత్రలో మహిళలు, యువ నాయకులు, సమాజంలో మార్పు తెచ్చిన వ్యక్తుల జీవిత గాథలను ప్రదర్శించామన్నారు. దేశవ్యాప్తంగా 100 రోజులు, 17,000 కిలోమీటర్ల ప్రయాణంలో 75 నగరాలను కవర్ చేస్తూ 25 ఈవెంట్లు నిర్వహిస్తుందన్నారు. ఇది 'స్వస్థ్య (ఆరోగ్యం), సేవా (సేవ), సంస్కార (జీవన విలువలు)' అనే సందేశాన్ని వ్యాప్తి చేస్తుందన్నారు. ఈ ప్రచారం ద్వారా ఇది కేవలం డైరెక్ట్ సెల్లింగ్ సంస్థ మాత్రమే కాకుండా, ప్రజల కేంద్రీకృతంగా, విలువల ఆధారంగా నడిచే ఉద్యమం అన్నది బలంగా చాటుతుందన్నారు. 2000లో స్థాపితమైనప్పటి నుంచి వేల విజయ గాథలను నిర్మించిందన్నారు. గృహిణులు, పదవీ విరమణ చేసిన వారు, యువత, మద్యం వ్యసనాన్ని జయించిన వ్యక్తుల వరకు, ముఖ్యమైన జీవన మార్పు తీసుకువచ్చి గౌరవప్రద జీవితాన్ని తిరిగి నిర్మించుకునే మార్గాన్ని కల్పించిందన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన స్పందన అద్భుతమన్నారు. ఆరోగ్యం, ఆర్థిక అవకాశాలు, బలమైన విలువలతో ప్రతి కుటుంబాన్ని శక్తివంతం చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. స్వస్థ్, వికసిత్ భారత్ వైపు మా ప్రయాణం కొనసాగుతున్నప్పటికీ, ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో మా సంకల్పం అట్టడుగు కాదన్నారు. ఈ సందర్భంగా ఆర్సీఎం మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక అగర్వాల్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో రూపాంతరణ యాత్ర వేడుక ఒక మైలురాయి అన్నారు. ఈ 17,000 కిలోమీటర్ల ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్తూ, ప్రతి మహిళకు గౌరవం, బలం, ఆత్మవిశ్వాసంతో జీవించడానికి అవకాశం కల్పించడంలో కట్టుబడి ఉన్నామన్నారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా కొత్త భారత నిర్మాణంలో భాగస్వాములు కావచ్చన్నారు. ఈ సందర్భంగా ఆర్సీఎం సీఈఓ సీఈఓ మనోజ్ కుమార్ మాట్లాడుతూ రూపాంతరణ యాత్రకు హైదరాబాద్‌లో వచ్చిన స్పందన, ప్యాషన్ చూస్తే గర్వంగా ఉందన్నారు. ఈ యాత్ర దేశంలోని కోట్లాది మందిని శక్తివంతం చేస్తూ, రాబోయే తరాలకు స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తు కోసం మార్గం సిద్ధం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్రి, ముకేష్ కొఠారి, ప్రియాంక అగర్వాల్, దిలీప్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెం బీసీ సేన ఆందోన రాజ్యాంగబద్ధమైన బీసీ రిజర్వేషన్లకు అడ్డంకులు వద్దు. ఉద్యమకారులు హెచ్చరిక



షాద్ నగర్ అక్టోబర్ 10( నిజం చెపుతాం)బీజిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని బీసీ సేన నాయకురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లపై విధించిన స్టే కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. 42 శాతం రిజర్వేషన్ అమలయేల కృషి చేయాలని ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేశారు.బీసీలకు న్యాయం చేయాలని, వారి హక్కులను హరించే కుట్రలను నిలువరించాలంటూ బీసీ సేన కార్యకర్తలు నినాదాలు చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలి అని%ొ% బీసీలందరూ కలిసికట్టుగా ఉద్యమించే సమయం ఆసన్నమైంది అన్నారు. రిజర్వేషన్లు సాధించడం కోసం ఎంతకైనా పోరాడతాం%ొ% 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధమైనది, చట్టబద్ధమైనది, న్యాయబద్ధమైనది,ధర్మబద్ధమైనది అన్నారు. దయజేసి దీనికి ఎవరూ అడ్డు రావొద్దు అన్నారు.ఈ కార్యక్రమానికి మద్దతుగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ హాజరై మాట్లాడుతూ...బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటం సామాజిక న్యాయానికి ప్రతీక. రిజర్వేషన్లు బీసీల హక్కులు, వాటిని ఎవరు తాకలేరు. స్టే పేరుతో బీసీ వర్గాలపై అన్యాయం జరుగుతుంటే మేము విద్యార్థి ఉద్యమం తరఫున నిరసిస్తామని అన్నారు.అలాగే ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన బీసీల హక్కులను రక్షించేలా వెంటనే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి, రిజర్వేషన్ అమలుకు అడ్డుకట్ట వేయాలనుకునే శక్తులపై కఠినంగా చర్యలు తీసుకునేవిధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.అనంతరం పోలీసులు జోక్యం తో ధర్నాను భగ్నం చేశారురంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా మీడియా అధ్యక్షుడు గిరిబాబు, చౌదరిగుడా మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య, ఉపాధ్యక్షులు అమృతం, దామోదర్ కొందుర్గు మండల అధ్యక్షురాలు వీరాపురం అనిత మరియు మండల బీసీ సేన సభ్యులు సాగర్ బాలమణి పొట్టి లావణ్య కావలి వెంకటేష్, కన్నా మల్లేష్ ,కన్న జంగయ్య, సుంకరి, లక్ష్మి, సుంకరి, శ్రీను మరియు పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



నిజం చెబుతాం అక్టోబర్ 10 (కల్వాల్) మండల పరిధిలోని ముద్విన్ గ్రామ బిజెపి నాయకులు 25 మంది శుక్రవారం ఉదయం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా వ్యవహరిస్తుందని, ప్రజాప్రభుత్వం లో కల్వకుర్తి నియోజకవర్గం దిన దిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పటికే వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టా మని రాబోవు రోజులో నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు, తండాలు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నామని తెలియజేశారు. రాబోవు రోజుల్లో తమ వంతు సహకారం అందించి ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా తోడ్పాటున అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహా , ఏ ఎం సి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్చ నాయక్ , ముద్విన్ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య , సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ సి ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి కాలనీ పబ్లిక్ సమస్యల సమీక్షలో మారబోయిన రవి యాదవ్...



శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శుక్రవారం ఉదయం 7 గంటలకు క్షేత్ర స్థాయిలో నడుస్తున్న "మనబస్తీ బాట" కార్యక్రమం యొక్క 8వ దినచర్యలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యువజన మాజీ ఉపాధ్యక్షుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకుడు, మారబోయిన రవి యాదవ్ పాపిరెడ్డి కాలనీ (106వ డివిజన్)లో వ్యక్తిగతంగా పాల్గొని ప్రజల సమస్యలను వీధి–వీధి విధంగా వినిపించారు. మారబోయిన రవి యాదవ్ స్థానిక ప్రజల నుంచి ప్రత్యక్షంగా అందుకున్న ప్రధాన సమస్యలు ఈ విధంగా ఉన్నాయి :

1. పానీయ జల సరఫరా : నీరు నియమితంగా అందరికి రాలేదుబీ అందిన నీరు మలినంగా ఉండటం, నీటి ప్రెజర్ చాలా తక్కువగా ఉండడం వల్ల ప్రజలు పెద్దగా అసంతృప్తి వ్యక్తం చేశారు.
2. డ్రెయినేజ్ సమస్యలు : కాలనీ మొత్తంలో డ్రెయినేజ్ పైపులు విరిగిపోయి, మురుగునీరు రోడ్డు మీద 24 గంటలు ప్రవహిస్తోంది ఇది ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోంది.
3. సీసీ రోడ్ పనులు ప్రసక్తి : స్థానికంగా అనుమతించబడిన సి సి రోడ్ పనులు ఒక నెలకు పైగా ప్రారంభించినప్పటికీ స్టీల్ సరఫరా సమస్యల వల్ల పూర్తి కాలేదు. రవి వెంటనే సిబ్బందితో మాట్లాడి రోడ్డుపనులు వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించడం జరిగింది.
4. వీధి దీపాల/ఎలక్ట్రికల్ పోల్స్ సంక్షేమం : అనేక వీధుల్లో ఎలక్ట్రిక్ పోల్స్ లేని కారణంగా వీధి దీపాల సమస్యలు ఉన్నాయిబీ రాత్రి రక్షణ మరియు ప్రజలు సురక్షితంగా ఉండటానికి వీధి లైటింగ్ సత్వర అవసరం ఉందని ప్రజలు పేర్కొన్నారు.
5. పారిశుద్ధ్య/చెత్త నియంత్రణ : కాలనీలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య ఏర్పాట్ల లోపం వల్ల దుర్వాసన మరియు వ్యాధి ప్రమాదం ఏర్పడుతుందని ప్రజలు నోటీసు చేశారు.రవి యాదవ్ హామీ:

"నేను ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినగలగటం నాకు బాధ్యతగా భావిస్తున్నాను. సంబంధిత శాఖలతో, స్థానిక అధికారులతో కలిసి ఈ సమస్యలపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకొంటాను. సి సి రోడ్డు పనుల్లో నిలిచిపోయిన కారణాలపై పరిశీలన చేసి, అవసరమైన మెటీరియల్ సరఫరాను కంట్రాక్టర్లకు నిర్ధారించిపనులను వేగవంతం చేయించడం నా ప్రధాన కర్తవ్యం అన్నారు. ఆరోగ్యభద్రతకు సంబంధించి డ్రెయినేజ్ మరియు పానీయ నీటి సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించాలి." ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, నవీన్ గౌడ్, ఆర్.జమ్మయ్య, సాయి నందన్ ముదిరాజ్, సురేష్ యాదవ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, వడ్డె శ్రీనివాస్, రాంబాబు, శ్రీశైలం యాదవ్, రాజు గౌడ్, జంగయ్య, శంకర్, అనిల్ యాదవ్, మున్నా, రాజు గౌడ్, వెంకట్, కృష్ణ, అశోక్, శివ యాదవ్, నర్సింహా, ఇల్లు మల్లేష్, సునంద, అనిత, నాగమణి, గుంజ నాగమణి, తదితరులుపాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ చందానగర్ షోరూంలో "మైన్ డైమండ్స్"షోని ప్రారంభించింది.



శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రపంచంలో అతి పెద్ద జ్యువెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ చందానగర్ షోరూంలో "మైన్ డైమండ్స్"షోని ప్రారంభించింది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యువెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబంధించిన మూలమైన సంస్థ.ఈ సంస్థ తమ చందానగర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిథులుగా వినియోగదారులు,శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.

ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు,లైట్ వెయిట్ ఆభరణాలు,పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ %డ డైమండ్స్ చందానగర్ షోరూంలో 10 అక్టోబర్ నుండి 19 అక్టోబర్,2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది.ఈ "డైమండ్స్ షో"సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి. భరణాల తరుగు చార్జీలపై 30% వరకు తగ్గింపు పొందండి.వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు.వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు.తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు.ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు,బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర,ఏధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది.

# బీజేపీ సీనియర్ నాయకుడు రాజు శెట్టి కురుమా జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 10 సిటిజన్ టైమ్స్ : – బీజేపీ సీనియర్ నాయకుడు రాజు శెట్టి కురుమా తన జన్మదినాన్ని సామాజిక సేవతో విశిష్టంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సురభి కాలనీ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, విద్యా ప్రాధాన్యతను వివరించారు. తరువాత ఆయన జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బందితో భోజనం చేసి, సమాజ శుభ్రత కోసం వారు చేస్తున్న కష్టసాధ్యమైన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక పరిసరాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని రాజు శెట్టి కురుమా పేర్కొన్నారు. వారి సేవలను గౌరవిస్తూ వారికి పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు రమేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు భీమని కిశోర్, ఉపాధ్యక్షురాలు కౌసల్య, కార్యదర్శి సిద్ధు, బాలరాజు, శ్రీకాంత్, మీన, లక్ష్మి, భరగవ్, కల్యాణ్, రాణి, మల్లేశ్, సతీశ్ మరియు ఇతర బీజేపీ నాయకులు పాల్గొని రాజు శెట్టి కురుమాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రోటీన్ల గురించి అందరికీ అవగాహన అవసరం





**- పౌల్ట్రీ ఇండియా, ఐపీఈఎంఏ ఆధ్వర్యంలో వరల్డ్ ఎగ్ డే వేడుకలు 2025**

సోమాజిగూడ, అక్టోబర్ 10(నిజం చెప్తాం): ప్రతి ఒక్కరికీ ప్రోటీన్లపై అవగాహన ఉండాలని, శరీరానికి తగిన పోషణ, ఆరోగ్యం ఉండాలంటే కోడిగుడ్లు తినాలని వక్తలు పిలుపునిచ్చారు. పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) సహకారంతో హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వరల్డ్ ఎగ్ డే వేడుకలు 2025 ను నిర్వహించారు. మన దేశంలో పెరుగుతున్న ప్రోటీన్ లోపాన్ని అరికట్టాలన్నా.. అందరికీ అందుబాటులో, తక్కువ ధరలో పోషకాహారం ఇవ్వాలన్నా కోడిగుడ్ల పాత్ర కీలకమని అవగాహన కల్పించారు. ప్రకృతి అందించిన సంపూర్ణ ఆహారంగా నిపుణులు చెప్పే కోడిగుడ్లలో అత్యంత నాణ్యమైన ప్రోటీన్లు, విటమిన్లు, అవసరమైన మినరల్స్ అన్నీ ఉంటాయని, అందువల్ల అన్ని వయసుల వారికీ.. అంటే పిల్లల నుంచి పెద్దలు, వృద్ధులు, అనారోగ్యం నుంచి కోలుకునే రోగుల వరకు అందరికీ ఇవి అత్యంత ఉత్తమమైన ఆహారమని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వర హేచరీస్ గ్రూప్‌కు చెందిన కె.జి. ఆనంద్, ప్రత్యేక అతిథిగా ఈక్వెస్ట్రియన్ ఛాంపియన్ శుశ్రుత కుమార్ హాజరయ్యారు.కార్యక్రమంలో వెట్ కాలేజీ డీన్ డాక్టర్ ఉదయ్, ఎపెడా ఏజీఎం ఆర్.పి. నాయుడు, ఏఫిఎస్ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ బాబు నాయక్, తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్ రెడ్డి, పి. చక్రధరరావు, పౌల్ట్రీ ఇండియా, సురేష్ చిట్టూరి శ్రీనివాస ఫార్మ్స్, ఎన్ఈసీసీకి చెందిన డాక్టర్ బాలస్వామి పాల్గొన్నారు.

# అరేబియాన్ బ్రాస్ట్ - గ్రిల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 10(నిజం చెపుతాం) నాచారం డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అరేబియాన్ బ్రాస్ట్ %డ గ్రిల్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అక్బర్ అబ్దుల్ ఖాదర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ప్రచురితమైన వీడియోనే నా ఆత్మహత్యకు కారణం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్అక్టోబర్ 10(నిజం చెపుతాం)సీనియర్ బిజెపై యం నాయకులు రేవెల్లి రాజు కుటుంబంలో జరిగే కలహాలే నా ఆత్మహత్యకు కారణం అని వీడియో పెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు రాజకీయ వ్యక్తిగత లాభం కోసం ఒక ప్రైవేటు వీడియోను ప్రసారం చేయడం స్వేచ్ఛ కాదు ఇది నేరం నైతిక వైపల్యం ప్రతి ఫార్వర్డ్ ప్రతి షేర్ ఒక జీవితాన్ని ఒక కుటుంబాన్ని నాశనం చేస్తుంది భారతీయ జనతా పార్టీ ఒక యువ చైతన్యవంతమైన ప్రజలను ప్రేమించే నాయకుడిని కోల్పోయింది ఇది ఉప్పల్ బిజెపి కుటుంబానికి భారీ నష్టం గోప్యంగా గౌరవించండి మానవత్వాన్ని నిలబెట్టండి పరువు నష్టం కోసం సోషల్ మీడియాను దుర్వినియోగం చేసి వారిని జవాబుదారీగా చేసి శిక్షించాలి అని సోషల్ మీడియా ద్వారా ప్రచురితమైన వీడియో నా పరువు ప్రతిష్ట కోసం బతికే నాకు జీవించే హక్కు లేదని తనంతట తాను ఫీలై ఆత్మహత్య చేసుకోవడానికి కారణం, బీబీనగర్ పెద్ద చెరువులో మృతదేహం లభ్యంబీబీనగర్ మండలంలోని పెద్ద చెరువులో శుక్రవారం తెల్లవారుజామున ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు చెరువు వద్దకు చేరుకున్నారు. మృతదేహాన్ని వెలికి తీసి, భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఒత్తిడిని అధిగమించండిలా ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహనా దినోత్సవం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 10(నిజం చెపుతాం)ప్రపంచ మానసిక ఆరోగ్య అహగాహనా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో అవగాహనా సదస్సు , రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీ జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా "యు అండ్ మీ" సంస్థ తరపున ప్రముఖ సైకాలజిస్ట్ సోమ రాధిక విచ్చేశారు. విద్యార్థులు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సైకాలజిస్ట్ సోమ రాధిక కోరారు. వారు మాట్లాడుతూ అందరూ కుటుంబం, ఉద్యోగం, సామాజిక బాధ్యతలు, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత సాధించడంలో ఒత్తిడి ఎదుర్కొంటున్నారన్నారు. సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. కళాశాల విద్యా కమీషనర్ ఆదేశాల మేరకు "మానసిక ఆరోగ్యం పై సామాజిక మాధ్యమాల ప్రభావం" అనే అంశంతో జరిగిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీని సాహిత్య %డ% సాంస్కృతిక విభాగం తరపున జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేయగా, సభ్యులు డా.ఆర్ చంద్రసాగర్, భాగ్య హెల్త్ క్లబ్ సమన్వయ కర్త, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, విద్యావిషయక సమన్వయ కర్త కె.గీత, డా.సిహెచ్ సత్యనారాయణ డా.ఎస్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్ యమునారాణి, డా.వి.శ్రీనివాసరావు, డా.పి.వేంకటేశ్వర్లు నిర్వహించారు. సదస్సులో పాల్గొని ప్రసంగించారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన జాబ్ మేళా




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 10( నిజం చెపుతాం)ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 10 వ తారీఖున జాబ్ మేళా విజయవంతం అయినట్టు, దాదాపు 15 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జాబ్ మేళా నిర్వహించినట్టు వారు తెలిపారు. బయటి నిరుద్యోగులతో పాటు, కళాశాల విద్యార్థులు కూడా పాల్గొన్నట్టు తెలియజేశారు. కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ 74 మంది జాబ్ మేళాకు హాజరైనట్టు, ఎక్కువ ప్యాకేజ్ మూడు లక్షల 50 వేలుగా, అతి తక్కువగా 1,50,000 సంవత్సరానికి గాను కంపెనీలు ఆఫర్ చేసినట్టు తెలియజేశారు. 87 నిరుద్యోగులు మేళాకు హాజరుకాగా 82 అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్టు తెలిపారు. ఉప్పల్ డిగ్రీ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉద్యోగాలకు సెలెక్ట్ అయినట్టు ప్లేస్మెంట్ ఆఫీసర్ తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలకు వచ్చిన కంపెనీలను అభినందించారు. ఈ ఉద్యోగ మేళాలో కళాశాల సిబ్బంది డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ రాజశ్రీ విశ్వనాథ్ కుమార్ డాక్టర్, గీత, డాక్టర్ యమునా డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ చంద్ర సాగర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అనూష ప్రవంతి శ్రీలత, అరుణ సూర్య పాల్గొని విజయవంతం చేశారు

# వడివడిగా సాగుతున్న సత్యనగర్ కమిటీ హాల్ పనులు

**- పనులు పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 10(నిజం చెపుతాం)ఉప్పల్ డివిజన్ లో న్యూ శాంతినగర్ బస్తీలో రూ.20లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవిరెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి, సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటపల్లి విజయకుమార్ ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ కుమార్ సుదర్శన్ శివ కుమార్, పోగుల ఎల్లారెడ్డి, పోగుల సంజీవ్ రెడ్డి, రాజు, కాసోజు సత్యనారాయణ, కృష్ణ మోహన్,నర్సింహా రెడ్డి, ఓంప్రకాష్,లింగయ్య, వెంకటేష్ సెట్, జనగాం రామకృష్ణ, అలుగుల అనీల్ కుమార్,ఈగ రాజేష్ ముదిరాజ్,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి మోహన్ నాయక్,అన్వార్ పాషా తదితూరులు పాల్గొన్నారు

# ఎల్ఐసి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..





పాలేరు, అక్టోబర్ 10 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం నగరంలో నవంబర్ 8,9 తేదీల్లో జరగనున్న ఎల్ఐసీ ఏవోఐ(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏంజెట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా) సౌత్ జోన్ ఆరవ మహాసభల పోస్టర్లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఏవోఐ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళూరి శ్రీనివాసరావు, నాయకులు వజ్జా మల్లిఖార్జున్ రావు,బొట్ట శ్రీనివాసరావు,కరుణాకర్,సురేష్ కుమార్, వెంకటరమణ,ఉసికల ప్రసాద్,మల్లిఖార్జున్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లుకు డబ్బులు ఇస్తాం అంటూ మీ ఊరికి వస్తున్నారా? జర జాగ్రత్త..!




పాలేరు, అక్టోబర్ 11( నిజం చెపుతాం న్యూస్ )పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లుకు డబ్బులు ఇస్తామ్.. అంటూ మీ ఊరి వీధుల్లోకి ఎవరైనా వస్తే తొందరపడి మీ ఇంట్లోని పాత మొబైల్ ఫోన్లను అమ్మేయకండి. ఇలా చేయడం వల్ల పీకల్లోతు చిక్కుల్లో పడతారని అధికారులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు. ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు.ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు. ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడుఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగుతుంటాడని, పాతవి, పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగుతుంటాడని, పాతవి, పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# మాజీ ఎంపీపీ దొడ్డ సురేష్ గారి మృతి పట్ల సంతాపం తెలియజేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



పాలేరు, అక్టోబర్ 10 ( నిజం చెపుతాం న్యూస్ ) 10-10-2025 సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల మాజీ ఎంపీపీ దొడ్డ సురేష్ గారి మృతి పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంతాపం తెలియజేశారు. వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# షేక్.జావీద్ కి నివాళులుఅర్పించిన ఎమ్మార్పీఎస్ - ఎమ్మెస్పి నాయకులు



పాలేరు, అక్టోబర్ 10 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండల కేంద్రం పాత బస్టాండ్ కు చెందిన షేక్ జావిద్ వయసు 40 సంవత్సరాలు జావేద్ కు గత మూడు రోజుల క్రితం బి.పి పెరిగి (హై బీపీ) బ్రెయిన్ లో పల రక్తం గడ్డ కట్టడంతో ఖమ్మంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున 5 గంటల 30 నిమిషాలకు తుది శ్వాస విడిచారు. జావీద్ కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు నేలకొండపల్లి పాత బస్టాండ్ వద్ద వారి స్వగృహానికి చేరుకొని జావిద్ పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జావేద్ నేలకొండపల్లి మండల ప్రజలకు సుపరిచితుడు పార్థివ దేహాని కి నివాళులర్పించేందుకు మండలంలో ఉన్న పలు గ్రామాల నుంచి వచ్చి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలోమాజీ జెడ్పిటిసి కుక్కల హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పగిడి కత్తుల వీదయ్య మాదిగ, మాదాసు వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు, సూదుల ఉపేందర్,( ఆర్.ఎం.పి ) తదితరులు నివాళులర్పించారు.

# సమాచార హక్కు చట్టం -ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంతమైన సాధనం..

**- అన్ని శాఖల సమగ్ర సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 10 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకుని, దాని ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారం పొందడమే కాకుండా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వామ్యులవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు జిల్లా కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు.ఈ సదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ుసమాచార హక్కు చట్టం ప్రజలకు శక్తినిచ్చే చట్టం అని అన్నారు. ఇది ప్రభుత్వ పారదర్శకతను పెంపొందించి, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని నెలకొల్పుతోందని తెలిపారు . ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించడం ద్వారా పరిపాలనా విశ్వసనీయత మరింతగా పెరుగుతోంది అని,ప్రతి శాఖ అధికారులు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలి అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలు, నిర్ణయాలు, సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్‌లో జిల్లా అధికారిక వెబ్ సైట్ నందు పొందుపరిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకునే ముందు, వారు కోరిన సమాచారం ఇప్పటికే అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలి అన్నారు. ఇది పారదర్శక పరిపాలనకు దోహదం చేస్తుంద అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో పీఐఓ, ఎపీఐఓ, అప్పీలేట్ అథారిటీ నియమించి, ఆర్టీఐ దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి. ప్రజల దరఖాస్తులపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ అవసరమైన మార్గదర్శకతతో సహా పూర్తి సమాచారం అందించాలి. సమాచారాన్ని నిరాకరించినప్పుడు దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలి అని సూచించారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని దానికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు మరియు సిబ్బంది తో సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ ప్రజల విజ్ఞప్తులకు సకాలంలో స్పందించడం, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులు నిర్వర్తిస్తామని వారు ప్రతిజ్ఞ చేసి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, డి సి ఓ రుక్మిణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, భూగర్భ జల శాఖాధికారి రమేష్ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఆర్థిక నిర్వహణ మరియు ఆర్థిక అవగాహనపై ఆన్లైన్ సదస్సు...,


భద్రాచలం అక్టోబర్ 10(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నిర్వహణ..స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఆర్థిక నిర్వహణ మరియు ఆర్థిక అవగాహన అనే అంశం పైనవెబినార్.నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సెక్యూరిటీ మరియు బోర్డ్ ఆఫ్ ఇండియా ప్రతినిధి మరియు ఫైనాన్షియల్ లిటరసీ సెషన్ నిపుణులైన ప్రకాశ్ రోనూర్ మాట్లాడుతూ%ొ%.వ్యక్తి ఆర్థిక జీవితంలో అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన మూలాధారాలు ఆరు స్తంభాలాంటివని అవి ఆదాయం,ఖర్చులు, పొదుపు,మదుపు, ఋణ నిర్వహణ,ఆర్థిక రక్షణ ఇవి చాలా ముఖ్యమైనవి. అదేవిధంగా డబ్బును ఖర్చు పెట్టేటప్పుడు అవసరాలు,కోరికలు,ఆశలు, ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఆదాయాన్ని ఖర్చు చేయాలని మరియుడబ్బు నిర్వహణకు ఒక సరళమైన బడ్జెట్ నియమం గురించి తెలియజేస్తూ ఆదాయంలో 50%%-%అవసరాలకు30%%-




%కోరికలకు 20%%-%పొదుపు మరియు పెట్టుబడులకు వినియోగించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి పారెల్లి శ్రీనివాస్ అధ్యాపకులు కోటగిరి రాంబాబు, రమేష్, కరీమా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమెరికాలో సత్తా చాటిన తెలుగుతేజం

కల్లూరు అక్టోబర్10(నిజం న్యూస్):ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభజ్ అధ్యక్షులు పసుమర్తి చందద్రావు కుమారుడు డాక్టర్ పసుమర్తి సందీప్ తన ప్రతిభ తో అమెరికా లో సత్తా చాటాడు. అమెరికాలోని వర్జినియా రాష్ట్రంలో డెంటల్ డాక్టర్ గా పని చేస్తున్నారు అమెరికాలోనే ఎడ్జ్ పత్రిక నిర్వహించిన 15వ వార్షిక అమెరికా టాప్ యంగ్ డెంటిస్ట్ - 2025 లో 40వ స్థానం సంపాదించి అవార్డుకు ఎంపిక కావడం జరిగింది.డాక్టర్ పసుమర్తి సందీప్ విజయవాడలోని "ఎన్టీఆర్" యూనివర్సిటీ అండ్ హెల్త్ సైన్సెన్స్ నుండి బిడిఎస్ డిగ్రీ పొంది అమెరికాలోని నోవా సౌత్ ఈస్ట్రాన్ యూనివర్సిటీ నందు పై చదువు పూర్తి చేసుకుని వర్జీనియా రాష్ట్రంలోని డాన్ విల్లె లో దంత వైద్యులుగా పనిచేయుచున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్యం అందించాలని డాన్ విల్లె ప్రాంతాన్ని ఎంచుకోవడం జరిగింది..సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పేషెంట్లకు, అంగవైకల్యం కలిగిన వారికి పునరావాస కేంద్రాలలో ఉన్న వారికి వైద్య సహాయం అందించినందుకు, దంత పరిశోధనకు క్రియాశీలక సహాయ సహకారాలు అందించినందుకు, అనేక పబ్లికేషన్స్ రచనలకు, అంతర్జాతీయ ఇంప్లాంటాలజిస్ట్ కళాశాల సభ్యుడిగా ఉన్నందుకుగాను ఈ అవార్డు ప్రకటించడం జరిగింది.ఈ




సందర్భంగా డాక్టర్ పసుమర్తి సందీప్ మాట్లాడుతూ నాకు స్ఫూర్తి ప్రదాతలు మా తల్లిదండ్రులే. నా మీద నమ్మకంతో విదేశీ విద్యకు పంపి నేను ఇంతటి విజయాలను సాధించటకు తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహమే అందుకు కారణం. నేను రిటైర్మెంట్ అయిన తర్వాత ప్రతి సంవత్సరం వేరువేరు దేశాలను సందర్శిస్తూ, అక్కడ ప్రజలకు వైద్య సేవలందిస్తానని తెలిపారు.సందీప్ ని కుటుంబ సభ్యులు,బంధువులు,మిత్రులు, శ్రేయోభిలాషులు కల్లూరు గ్రామస్తులు అభినందించారు.

# ఇంట్లో చొరబడి.. బంగారు ఆభరణాలు నగదు చోరి..

### -బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులు..

చర్ల అక్టోబర్ 9 (నిజంచెపుతాం) మండలంలోని గొమ్ముగూడెం పంచాయతీ గాంధీ నగరం గ్రామంకు చెందిన కోడి రెక్కల భాస్కరరావు ఇంట్లో చొరబడి బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరి కి పాల్పడ్డారు. భాస్కర రావు సమ్మక్క భద్రాచలం కూతురు ఇంటికి వెళ్లారు. గురువారం ఊరు నుండి వచ్చే సరికి తలుపు తాళ్ళాలు పగలగొట్టి ఉన్నాయి. అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా రెండు బీరువాలు పగలగొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు మంగళ సూత్రం తాడు. బ్రాసిలైట్. ఐదు ఉంగరాలు బుట్ట జోడు. 80 వేల రూపాయల నగదు కనిపించలేదు. బంగారు ఆభరణాల విలువ సుమారు 12 లక్షలు ఉంటుందని వారు తెలిపారు దీంతో బోరున విలపిస్తూ. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నర్సిరెడ్డి కి ఫిర్యాదు చేశారు శు క్రవారం ఉదయం సిఐ రాజు వర్మ ఎస్ఐ నర్సిరెడ్డి నేతృత్వంలో




కొత్తగూడెం క్లూ జ్. టీం గాంధీనగరం చేరుకొని ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించారు కుటుంబ సభ్యులను వివరాల అడిగి తెలుసుకొని. సోరి కి పాల్పడిన వస్తువుల పై ప్ ఫింగర్ ప్రింట్లు తీసుకున్నారు. కొత్త వాళ్లు ఊర్లోకి ఎవరైనా వచ్చారా. మీకు ఎవరి మీదైనా అనుమానాలు ఉన్నాయా అని కుటుంబ సభ్య లను అడిగారు. ఎవరైనా తప్పు చేస్తే సాయంత్రం లలోగా తెలపాలని అన్నారు

# విద్యార్థుల సమస్యకు వెంటనే స్పందించి పరిష్కారం చేస్తానన్న యం.ఇ. ఓ.

పాలేరు, అక్టోబర్ 10 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం కేంద్రమైనటువంటి ముదిగొండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు ఎక్కువగా ఉ ండటం వలన రూమ్స్ సరిపోవటం లేదు ఒక రూమ్ ఎగస్ట్రా ఉ న్నాగాని రేకులు మొత్తం వర్షం వచ్చినప్పుడు కురుస్తుంది. ఆ గది మొత్తం కూడ చెదలు పట్టి ఉన్నది. పాఠశాల తరగతి గదుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పగా స్కూల్ యొక్క ప్రాబ్లంని ఎం ఈ ఓ. దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు వెంటనే స్పందించి విద్యార్థుల కోసం గదుల సమస్యని తొందర్లోనే తీరుస్తామని చెప్పారు. ఎంఈఓ వెంటనే స్పందించి సమస్య తీరుస్తామని చెప్పినందుకు విద్యార్థుల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్, ( ఎన్ హెచ్ ఆర్ సి ) ముదిగొండ మండల అధ్యక్షులు.



# పెంచిన డిగ్రీ ఫీజులను వెంటనే తగ్గించాలి

### - ఫీజుల పేరుతో విద్యార్థులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయొద్దు
### - పిడి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు వి విజయ్

భద్రాచలం అక్టోబర్ 10(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు భారీగా పెంచిన వివిధ రకాల ఫీజులను తగ్గించాలని ఈరోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని రామచంద్రా డిగ్రీ కాలేజీ వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు వి విజయ్ మాట్లాడుతూ,కాకతీయ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సుల ఫీజులను అమాంతం పెంచడం హేయమైన చర్య, పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర, అంతంతమాత్రంగానే సాగుతున్న డిగ్రీ కోర్సులను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని వారు అన్నారు.గత కాలం ఫీజులతో చూస్తే ప్రస్తుతం యూనివర్సిటీ పెంచిన ఫీజులకు భూమికి, ఆకాశానికి ఉన్నంత దూరం ఉందని దీని ద్వారా పేద విద్యార్థులకు ముఖ్యంగా ఆదివాసీ విద్యార్థులకు ఆర్థిక భారం అధికమవుతుంది.




ప్రభుత్వాలు యూనివర్సిటీలకు ఇవ్వాల్సిన నిధులను తగ్గిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను సమస్యలకు నిలయంగా మార్చడం మూలాన ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని విద్యార్థులపై ఫీజుల రూపేనా మోపిన భారాన్ని తక్షణమే దించాలని, పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళనలను చేపడతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్.నరేందర్.లోకేష్. చంటి. లోహిత.నందిని.దీక్షిత. సుబ్బలక్ష్మి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే

హుజూర్ నగర్ అక్టోబర్ 10 నిజం చెపుతాం న్యూస్ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లపై బీసీలకు జరిగిన అన్యాయంపై బీసీల సత్తా ఏమిటో చూపించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ స్పందన తరువాత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. నాలుగు వారాలు ఎన్నికలు వాయిదా వేస్తు కోర్ట్ స్టే ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నాలుగు రోజులుగా ట్రయల్ నడుస్తున్నప్పుడు మొదటి రోజే కాకుండా అనేక వాదుల విన్నాక స్టే ఇవ్వడం బాధాకరమన్నారు. ఇటువంటి సమయంలో అన్ని పార్టీలు బీసీలకు మద్దతుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ



ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి రావినూతల ఇందిర, గోపాలపురం, బూరుగడ్డ గ్రామ అధ్యక్షులు ఎరగని గురుస్వామి, కాలువ వెంకటేశ్వరరావు, వార్డు అధ్యక్షులు, బండి నాగేశ్వరరావు, కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కంబాల సీతమ్మ, కొత్తూరి బ్రహ్మచారి,చిలక రాజు చిన్న సైదులు, గొట్టే ఆంజనేయులు, చిలక రాజు పెద్ద సైదులు, కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, ఎస్.కె సైదా తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ అసలు గుట్టు బయటపడింది-ఆకోజు సునీల్ కుమార్

భద్రాచలం అక్టోబర్ 10 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వెలువరించిన తీర్పుపై స్పందించిన భద్రాచలం మండలం బి.ఆర్.ఎస్.పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ"బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి మళ్లీ బహిర్గతమైంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, రెండేళ్లుగా బీసీలను మోసం చేస్తూ నాటకాలు ఆడింది.తమ అనుకూల వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, నిన్న కావాలనే హైకోర్టులో విచారణను ఇవాళ్టికి వాయిదా వేయించి..ఇవాళ కోర్టు నుండి స్టే తెచ్చుకుంది అనేది స్పష్టమైంది.ఇది కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేకుండా కేవలం రాజకీయ లాభాల కోసమేవ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైంది.అలాగే, ఆయన మరింతగా పేర్కొంటూ"కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీ సామాజిక వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు నిజమైన న్యాయం చేయడంలో విఫలమైంది. ఈరోజు హైకోర్టు తీర్పుతో వారి అసలు ఉద్దేశం బట్టబయలైంది" అన్నారు.అసెంబ్లీలో బారాస శాసనసభ్యులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఒకసారి రాజ్యాంగబద్ధంగా అని మరొకసారి



పార్టీ పరంగా అని మరొకసారి జీవో ద్వారా అని రకరకాలుగా మంత్రులు మాట్లాడుతున్నారని అన్నారు బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బి ఆర్.ఎస్. ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని, ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఆకోజు సునీల్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్య దేశంలో సమాచారం పొందడం ప్రజల హక్కు:





### - డి.ఐ. ఇ. ఓ.భాను నాయక్.

నేరేడుచర్ల, అక్టోబర్ 10/నిజం చెపుతాం న్యూస్:ప్రజాస్వామ్య దేశంలో పారదర్శకత, జవాబుదారితనం ఉండేందుకు ప్రతి పౌరుడు తన కావలసిన సమాచారాన్ని స్వేచ్ఛగా పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని డిఐఈఓ భాను నాయక్ అన్నారు. సమాచార హక్కుచట్టం 2005 వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డి.ఐ.ఇ.ఓ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని, అలాగే తమ వంతుగా చట్టంపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలు,ప్రభుత్వ రంగ సంస్థల నుంచి మనకు అవసరమైన ఎలాంటి సమాచారం అయినా ఒక దరఖాస్తు ద్వారా సులభంగా పొందవచ్చు అన్నారు. సమాచార హక్కు చట్టం ఒక ఆయుధం లాంటిదని, ఆయుధానికి పదును పెడితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ముఖ్యంగా యువత సమాచార హక్కు చట్టంపైఎక్కువదృష్టిపెటర్టివినియోగించుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే అన్ని చట్టాల గురించి అవగాహన పొందాలన్నారు. అలాగే విద్యార్థులు కూడా పరీక్షలు సమీపిస్తున్నందున కష్టపడి చదవాలన్నారు. ఇంటర్మీడియట్ వ్యవస్థలో ఎఫ్ ఆర్ ఎస్ పద్ధతిని అమలు చేస్తున్నామని, దీంతో గైర్హాజరైన విద్యార్థులను పరీక్షకు అనుమతించాలని హెచ్చరించారు. ప్రభుత్వ కళాశాలలో సీసీ కెమెరాలు కూడా ఉన్నాయని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. మంచి ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, నరసింహారావు, శ్రీనివాసులు, నరసింహ చారి,నరేందర్, గణేష్, ప్రసాద్,సునీత, అంజయ్య, వీరు,వెన్నెల, లైబ్రరీయన్ జానకిరామ్ రెడ్డి, ఆఫీసు స్టాఫ్ బి అన్వేష్, సుశాంత్ కుమార్, దుర్గయ్య, మమదబేగం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ ఎత్తివేసిన ప్రభుత్వం

అక్టోబర్ 10 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 29న ఇచ్చిన ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ను తదుపరి నోటిఫికేషన్ వచ్చే వరకు నిలిపివేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను నిలిపివేసిన రాష్ట్ర ఎన్నికల సంఘంహైకోర్టు ఆదేశాల మేరకు నిలిపివేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుందితెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ ఎత్తివేసి రాష్ట్ర ప్రభుత్వం.

# దగ్గు మందు కారణంగా చిన్నారుల మృతి..

మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో దగ్గు మందు కారణంగా చిన్నారులు మృతి చెందిన అంశంపై సీబీఐతో విచారణ జరపాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రముఖ న్యాయవాది విశాల్ తివారి ఈ పిటిషన్ దాఖలు చేశారు. మొదట ధర్మాసనం నోటీసులు జారీ చేసేందుకు అంగీకరించింది. ఆ తర్వాత కేసును పరిశీలించిన అనంతరం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది.న్యూస్ పేపర్లు చదివి పిటిషనర్లు కోర్టును ఆశ్రయిస్తున్నారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. తాను ఏ రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహించడం లేదని, కానీ తమిళనాడు, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఈ విషయంలో తీవ్రమైన చర్యలు తీసుకున్నాయని పేర్కొన్నారు. వాటిని విస్మరించలేమని మెహతా కోర్టుకు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మాజీ జెడ్పిటిసి కొప్పులు సైదిరెడ్డి

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 10 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం శ్రీనివాసపురం లో అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణం ఉండటంతో ఈరోజు అమరవరం నుండి వస్తున్న దాన్యం లారీ అదుపుతప్పి బ్రిడ్జి పై నుండి వాగులోకి పడిపోయింది ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయినవి అందుబాటులో ఉన్న ప్రజలు అక్కడకు చేరుకొని చూడగానే పడిపోయిన లారీ అందులో ఉన్న డ్రైవర్ను బయటకు తీసి చూడగానే గాయాలైన తెలుసుకొని 108 అంబులెన్స్ కి ఫోన్ చేయగా అందుబాటులో లేకపోగా అప్పుడే వస్తున్న మాజీ జడ్పిటిసి కొప్పులు సైదిరెడ్డి గారు తన కారులో ఎక్కించుకొని హాస్పిటలకు తరలించడం జరిగినది అసంపూర్తిగా ఉన్న ఈ బ్రిడ్జిని ఇంతకుముందు అధికారులకు తెలియజేసిన పట్టించుకునే నాధుడు లేకపోయినాడు ఇప్పటికైనా ఆలోచించి ఈ బ్రిడ్జిని పూర్తి చేయవలసిందిగా కోరినారు

# గోమాత పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 10 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆది వరహా లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రమునందు ఈరోజు ఉదయం 9 గంటలకు కుంకుమ పూజ కార్యక్రమం అనంతరం దేవాలయంలో గోపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఉదయం 10 గంటలకు గోమాత పూజ ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం సహకరించిన దాత ములుగు భాస్కర్ వీణ దంపతులు మరియు జూలకంటి ఉపేందర్ మమతా దంపతులు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ కారునిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు మరియు ఆలయ అర్చకులు హరీష్ కుమార్ ఆచార్యులు పి శ్రీనివాసచార్యులు యరగని గురవయ్య తిరిపిశెట్టి హరీష్ కుమార్ సురభి సైదులు గూడెపు బ్రహ్మం పొదిల వీరబాబు వెంకన్న సైదులు



అనసూయమ్మ వై రమేష్ ఉపేందర్ అత్యధిక సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బెల్లంకొండ రాజశేఖర్‌కి ఘన సన్మానం

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 10 నిజం చేపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామ నివాసి అయిన విద్య వేత డాక్టర్ బెల్లంకొండ రాజశేఖర్ ఇటీవల ఇటీవల వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ పదవి బాధ్యతలు పొందిన సందర్భంగా ఆయనకు ఈరోజు లింగగిరి ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంప్లెక్స్ హెచ్ఎం పెనుగొండ శ్రీనివాసరావు హాజరై డాక్టర్ బెల్లంకొండ రాజశేఖర్ కి శాలువా కప్పి సత్కరించి మాట్లాడుతూ బెల్లంకొండ రాజశేఖర్ కష్టపడి సాధించిన ఈ విజయం యువతకు ప్రేరణ నిస్తుందని విద్యా రంగంలో ఆయన కృషి ప్రశంసనీయమైనదని అన్నారు సన్మానితులు డాక్టర్ బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ నా విజయంలో నాకు తోడ్పడిన గురువులు కుటుంబ సభ్యులు సహచరులకు ఈ గౌరవం అంకితం చేస్తున్నారన్నారు



ఈ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి ధనలక్ష్మి ఎండి నజీమా ఇందిరాల జ్యోతి బి చందు విద్యార్థులు స్నేహితులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు

# సమాచార హక్కు చట్టంపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం.

**- ఎస్సై రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, అక్టోబర్ 10/ నిజం చెపుతాం న్యూస్. సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం నాడు జానపహాడ్ రోడ్డులో ఆటో డ్రైవర్లు కు సమాచార హక్కు చట్టం, మానవ హక్కుల ఉల్లంఘన పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమాచార హక్కు తెలుసుకునే బాధ్యత ఉందని , ఫోక్సో హక్కు చట్టం గురించి కుడా తెలుసుకోవాలని,ఆటోలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ ఆటోలకు చెందిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్లపై పోలీసులు కనబడితే ఆటోలను దూరంగా ఉంచకుండా, తమ ప్రయాణాలు సాఫీగా సాగించుకోవాలని, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ఆటోకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా పొందాలని, ఆటోలకు పొల్యూషన్ సర్టిఫికెట్, ఆర్సీ కార్డుతోపాటు, బీమా కూడా



చేయించాలన్నారు. ఆటోలు తమకు మాత్రమే కాకుండా అందులో ప్రయాణిస్తున్న వారి ప్రాణాలకు కూడా రక్షణగా బీమా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

# హస్త వ్యవస్థలో గ్రామపంచాయతీ బజారులు

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 10 నిజం చెపుతాం న్యూస్ రూరల్
హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో డ్రైనేజీ నీటితో బురదమైన తొమ్మిదో వార్డు బజార్ల మిట్ట గూడెంలోనే తొమ్మిదో వార్డులో డ్రైనేజీ తీయక మూడు నెలలు దాటింది ఆయన గాని గ్రామపంచాయతీ వారు పట్టించుకోవడం లేదు ఎన్నిసార్లు విన్నవించుకున్న రాజకీయ నాయకులు గానీ గ్రామపంచాయతీని సిబ్బంది గానీ సిబ్బంది గాని మా గోడు పట్టించుకునే నాధుడు లేదని ఆ వార్డు ప్రజలు ఆపోతున్నారు ఎలక్షన్లు అప్పుడు మాత్రం మేము అది చేస్తా ఇది చేస్తాం అని చెప్పి ఓట్లు



అడగడానికి వస్తారు ఇప్పుడు మాత్రం ఏ ఒక్క రాజకీయ నాయకుడు రావడం లేదు ఇళ్లల్లో వాడు డ్రైనేజీ నీళ్ల పోయే పరిస్థితి లేక అందులో పేర్కొనపోయి దోమల గుడ్లు పెట్టి విపరీతంగా వస్తున్నాయి అసలే దోమలు సీజను వస్తుంది దోమల పెరిగి వాటి మీద వారిని దోమలు పిల్లగాలని కుడితే మలేరియా డెంగ్యూ జ్వరం వచ్చే అవకాశం ఉంది రేపు ఓట్లు అడగటానికి ఏ నాయకుడు వచ్చినా గాని నిలదీసి మా బజార్ పరిస్థితి ఏమిటి మాకు డ్రైనేజీ సిసి రోడ్డు పోసిన వారికి మా ఓట్లు వేస్తామని కరగండిగా చెపుతాం అని అంటున్నారు కావున ఇప్పటికైనా మా బాధను అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని వార్డు ప్రజలు వేడుకుంటున్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బోథ్ ఆదివాసీ ముద్దుబిడ్డ ఆత్రం సుశీల

నేరడిగొండ అక్టోబర్ 10( నిజం చెపుతాం): నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో బోథ్ ఆదివాసీ ముద్దుబిడ్డ ఆత్రం సుశీల కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆమెతో పాటు మరి కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటేశ్వర్లను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు ఉచితంగా అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని, ఇవే కాకుండా మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే మంచి ఆశయంతో ప్రజా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని ఆయన



తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు ప్రభుత్వం చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఇందిరా శక్తి క్యాంటీన్ లు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి ఆర్థిక లబ్ది కలిగించే పథకాలను కూడా అమలు చేస్తున్నామన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలు చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో విజయం సాధించాలి

అక్టోబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా రాష్ట్ర స్థాయి (ఎస్ జి ఎఫ్) బాక్సింగ్ కి ఎన్నికైన నిర్మల్ జిల్లా క్రీడాకారులు అండర్ 17 బాల,బాలికల రాష్ట్రస్థాయి (ఎస్ జి ఎఫ్) పోటీలు వరంగల్ లో 10 నుంచి 12 వరకు నిర్వహిస్తున్నారు ఇట్టి పోటీలకు నిర్మల్ జిల్లా నుంచి ఏడుగురు క్రీడాకారి అన్నికైనారు వీరిలో నికిత, (భైంసా), కీర్తన, (నిర్మల్) , అభినయ, (నర్సాపూర్) శ్రావణి, (ఖానాపూర్) పల్లవి,( బాసర) కవిత (జామ్ )సంజనా (నిర్మల్) పాల్గొంటున్నారని నిర్మల్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ చందుల స్వామి తెలిపినారు వీరిని నిర్మల్ జిల్లా బాక్సింగ్ ప్రెసిడెంట్ (ఎస్ జి ఎఫ్) సెక్రటరీ రవీందర్ గౌడ్ నిర్మల్ క్రీడల అధికారి శ్రీకాంత్



రెడ్డి రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిరోజు చూపించి జాతీయస్థాయిలో ఎన్నిక కావాలని అభినందనలు తెలిపారు

# వైభావంగా బతుకమ్మ నిమజ్జనం

నేరడిగొండ అక్టోబర్ 10(నిజం చెపుతాం) ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామం లో గల ఎస్సీ కాలనీ మహిళలు గురువారం రాత్రి బతుకమ్మ నిమజ్జనోత్సవం ఉపవాసాలు ఉండి నియమనిష్ఠలతో వైభావంగా నిర్వహించారు. మహిళలు, యువతులు కలిసి రంగు రంగు పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి బతుకమ్మ శోభయాత్ర నిర్వాయించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు విధుల గుండా పాటలు పడుతూ నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. బతుకమ్మ.. వెళ్లి రావమ్మా అంటూ కొలుస్తూ పూజలు నిర్వాయించారు. అనంతరం సమీపంలో గల



వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇందులో మహిళలు చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుక

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రం టి ఎన్ జి ఓ భవనం లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాతీయ డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ వ్యవస్థాపకులు శ్రీ మానసాని కృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్ సూచన సలహాల మేరకు, నిర్మల్ జిల్లాలో డి జె ఎఫ్ ఐదవ ఆవిర్భావ సభ వేడుకలను నిర్వహించడం జరిగింది జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు అయినటువంటి డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకొని ఐదవ వసంతంలోకి అడుగుతున్న సందర్భంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వ పథకాలు కొరకై పోరాడుతున్నటువంటి యూనియన్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విద్య వైద్య రంగాలలోనే కాకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు జర్నలిస్టులకు సరైన న్యాయం జరగాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏర్పాటైనదిఈ సమావేశానికి వివిధ సంఘాల నాయకులు పాత్రికేయ మిత్రులు అందరూ పాల్గొనడం జరిగింది ముఖ్య అతిథిగా వచ్చిన సంఘాల నాయకులు రాజు ముదిరాజ్ తెలంగాణ దివ్యాంగుల పునరావాస అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి సాయన్న బంజారా సేవా సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రోహిదాస్ రాథోడ్



రోహిదాస్ నిర్మల్ జిల్లా లంబడాకుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు జాదవ్ అశోక్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ నిర్మల్ జిల్లా కార్యదర్శి యాదవ రవీందర్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ యూత్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రశాంత్ నాయక్ ఎన్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్ ఎంహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణ ఫిసికల్ హ్యాండీక్యాప్డ్ లోకేశ్వర్ మండలాధ్యక్షుడు షేక్ శంకర్ డి జె ఎఫ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే సూర్యకాంత్ డి జె ఎఫ్ ప్రధాన కార్యదర్శి మారాజు గంగాధర్ డి జె ఎఫ్ కోశాధికారి అరుగుల పోశెట్టి డిజే ఎఫ్ కార్యదర్శి తాడిచెట్ల మధుకర్ డి జె ఎఫ్ గౌరవ అధ్యక్షులు చింతపండు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# డీజేఎఫ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం

అక్టోబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)జర్నలిస్టుల హక్కులకై పోరాటంనిర్మల్‌లో డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ ఐదవ ఆవిర్భావ వేడుకలు డెమోక్రెటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (డీజేఎఫ్) ఆవిర్భావ వేడుకను నిర్మల్ జిల్లా కమిటీ నిర్వహించింది. జాతీయ డీజేఎఫ్ యూనియన్ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోలా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ ఐదవ ఆవిర్భావ సభ జరిగింది. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం స్థాపించిన డీజేఎఫ్ యూనియన్ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో, విద్య, వైద్య రంగాలలో జర్నలిస్టులకు సరైన న్యాయం జరగాలనే లక్ష్యంతో ఈ యూనియన్ పనిచేస్తోంది. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా రాజు ముదిరాజ్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి తెలంగాణ దివ్యాంగుల పునరావాస అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సట్టి సాయన్న, బంజారా సేవా సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రోహిదాస్, నిర్మల్ జిల్లా లంబాడాకుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు జాదవ్ అశోక్ నాయక్, ఎల్ హెచ్ పీ ఎస్ నిర్మల్



జిల్లా కార్యదర్శి యాదవ రవీందర్ నాయక్, ఎల్ హెచ్ పీ ఎస్ యూత్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు జాదవ్ ప్రశాంత్ నాయక్, ఎన్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్, ఎం హెచ్ పీ ఎస్ జిల్లా కార్యదర్శి కృష్ణ, ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ లోకేశ్వర్ మండలాధ్యక్షుడు షేక్ శంకర్ హాజరయ్యారు. డీజేఎఫ్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు కామ్లే సూర్యకాంత్, ప్రధాన కార్యదర్శి మారాజు గంగాధర్, కోశాధికారి అరుగుల పోశెట్టి, కార్యదర్శి తాడిచెట్ల మధుకర్, గౌరవ అధ్యక్షులు చింతపండు నరసయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల రాస్తారోకో

**-ప్రభుత్వం అసమర్థత వల్లే బీసీ రిజర్వేషన్ వాయిదా**

**- ప్రభుత్వం హామీ మేరకు బీసీ రిజర్వేషన్ అమలు చెయ్యాలి - బీసీ సంఘం నాయకులు**

తలమడుగు అక్టోబర్ 10( నిజం చెపుతాం ప్రతినిధి ) : సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ మేరకు వెంటనే బీసీ రిజర్వేషన్ వర్తింప చెయ్యాలని తలమడుగు మండల బీసీ సంఘం నాయకులు మేకల రవికాంత్ డిమాండ్ చేశారు బీసీ రిజర్వేషన్ పై స్టే కు వ్యతిరేకం గా శుక్రవారం సుంకిడి గ్రామం లోని అంతరాష్ట్ర రహదారి పైన మండల బీసీ సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు ప్రభుత్వనికి వ్యతిరేకం గా నినాదాలు చేశారు బీసీ సంఘం మండల అధ్యక్షులు మేకల రవికాంత్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ ను వెంటనే అమలు చెయ్యడం లో ప్రభుత్వం విఫలం అయ్యిందని ప్రభుత్వం అసమర్థ వల్లే బీసీలకు అన్యాయం జరుగుతుంది ప్రభుత్వం బీసీ పైన కపట ప్రేమ చూపుతుంది దానికి నిదర్శమే ఇది అని కేవలం రిజర్వేషన్ అనేది మాటలకూ మాత్రమే పరిమితం



అవుతూ బీసీ లను వంచనకు గురించి చేస్తుందని ప్రభుత్వం లో ఉన్న బీసీ మంత్రులు ఎమ్మెల్యే లు బీసీ రిజర్వేషన్ అమలు పరించేందుకు ముందుకు రావాలని లేని పక్షం లో వెంటనే రాజీనామా చేసి డిమాండ్ చేశారు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రాధికా రాస్తారోకో ను విరమింపజేశారు ఈ కార్యక్రమం లో బీసీ సంఘం నాయకులు అసం రవి రామాకాంత్ వెంకటేష్ మహేందర్ ఆశన్న తదితరులు పాల్గొన్నారు

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసిన బుర్కపల్లి గ్రామస్తులు



బజార్ హత్నూర్ అక్టోబర్ 10,(నిజం చెపుతాం) :మండల కేంద్రంలోని బుర్కపల్లి గ్రామస్తులు శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని శాలువతో సన్మానించి బీఆర్ఎస్ పార్టీ మోర ఒడి ఎంపీటీసీ అభ్యర్థిగా కాప్సే అక్షయ్ ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేస్తోన్న కాంగ్రెస్

**- ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచన లేకపోవడంతోనే రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారు**

**- అంశంపై పలువురు కోర్టును ఆశ్రయిస్తారని ప్రభుత్వానికి తెలియదా**

**- 22 నెలల నుంచి బీసీ రిజర్వేషన్ కొరకు ఢిల్లీలో ఎందుకు కొట్లాడలేదు**

**- బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్**



బోథ్ నియోజకవర్గ ఇంచార్జి అక్టోబర్ 10 ( నిజం చెపుతాం ) : కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన లేకపోవడంతోనే రిజర్వేషన్ల పేరిట డ్రామాలు అడుతోందని బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా నాయకులు మజర్ అన్నారు రిజర్వేషన్ల స్టే పై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే రిజర్వేషన్ల పేరిట బడుగు బలహీన వర్గాలను మోసం చేస్తోంది అన్నారు 22 నెలల కిందటే బిసి రిజర్వేషన్ గురించి ప్రస్తావించిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాకుండా గల్లీలో ఎందుకు కొట్లాడుతున్నారని ప్రశ్నించారు 22 నెలల సమయంతో ఢిల్లీలో ఫలితం కనిపించేది కాదా అని ప్రశ్నించారు స్థానిక ప్రజలు కాంగ్రెస్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పసిగట్టిన రేవంత్ ఎన్నికలు ఆపాలనే ఇలాంటి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు బీసీ లకు నిజంగా రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వనికి ఉండి ఉంటే గత 22 నెలల కాలం నుంచి ఢిల్లీలో ఎందుకు కొట్లాడలేదు రిజర్వేషన్లపై పలువురు కోర్టుకు వెళ్తారని ప్రభుత్వం ఆ మాత్రం పసిగట్టకుండానే నిర్ణయం తీసుకుంటుందా ఇంతటి కన్ఫ్యూజన్ లో ఏ ప్రభుత్వమైనా ఎన్నికలు నిర్వహిస్తుందా ఇది కేవలం 6 గ్యారంటీల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఆడిన ఎన్నికల డ్రామా అని మండిపడ్డారు బిసి బిల్లుకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపిన బిల్లుకు చట్టబద్ధత సాధించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం మానేసి 6 గ్యారంటీలు అమలు చేస్తూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పని ఖతమైందని ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు

## మొబైల్ షాపును ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ అక్టోబర్ 20(నిజం చెపుతాం): నెరడిగొండ మండల కేంద్రానికి చెందిన ఖదీర్ ఏర్పాటు చేసుకున్న ఎ 1 మొబైల్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని ఎమ్మెల్యేని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, నాయకులు సురేందర్ తదితరులు ఉన్నారు.

# అయ్యో.. గిట్ల అయ్యిందేమి

**- అంతటా స్థానిక ఎలక్షన్ గురించే చర్చ**

**- నిరాశలో ఆశవహులు**



తలమడుగు అక్టోబర్ 10 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడడంతో ఆశావహుల్లో నిరాశ అలుముకుంది స్థానిక ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగంసిద్ధం అయ్యింది కానీ కోర్ట్ స్టే తో మళ్ళీ మొదటికి వచ్చింది జిల్లా మండల పరిషత్ పాలకవర్గాల కాలపరిమితి పూర్తయి చాలా రోజులవుతోంది మళ్లీ ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా అని ఎంతోమంది లీడర్లు ఆశవహులు ఎదురుచూశారు ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జడ్పీటీసీ ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల రిజర్వేషన్లు ఖరారు కావడం ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేయడంతో అన్ని పార్టీల ఆశావహులు ఎన్నికలకు అన్ని విధాలా సిద్ధమయ్యారు ఆయా పార్టీలు బలమైన అభ్యర్థులను వెతికి ఎలాగైనా తమ సత్తా పార్టీ ప్రభాల్యం పొందాలని స్కెచ్ వేసుకున్నారు నామినేషన్ వేసి స్థానిక పోటీలో ఎలాగైనా గెలుపొందలనే కసి తో ఉన్న అభ్యర్థులకు ఇంతలో కోర్టు స్టే ఇవ్వడం తో వారు తీవ్ర నిరాశ చెందారు మళ్ళీ ఎప్పుడో అని స్థానిక ఎలక్షన్ కొరకు నిరీక్షిస్తున్నారు

## నిర్మల్ జిల్లాలో 47 మద్యం దుకాణాలకు కేటాయింపులు వేగవంతం



అక్టోబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం నిజం చెపుతాం)నిర్మల్ మద్యం షాపుల లాటరీ 47 దుకాణాలకు రేపు కూడా దరఖాస్తులు స్వీకరణ నిర్మల్ జిల్లాలోని 47 మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ వేగవంతమైంది. 2025-2027 కాలానికి (01.12.2025 నుండి 30.11.2027 వరకు) దుకాణాల లైసెన్సుల కోసం రేపు, 11.10.2025న కూడా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, నిర్మల్, అబ్దుల్ రజాక్ తెలియజేశారు.సాధారణంగా సెలవు దినమైనప్పటికీ, దరఖాస్తుదారుల సౌలభ్యం కోసం జిల్లా ఎక్సైజ్ కార్యాలయం రేపు కూడా పని చేస్తుందని ఆయన వెల్లడించారు.ముఖ్య వివరాలు: దరఖాస్తు గడువు: అక్టోబరు 18 వరకు. ఎంపిక పద్ధతి: అక్టోబరు 23న లాటరీ డ్రా ద్వారా. ఎంపిక జిల్లా కలెక్టరు పర్యవేక్షణలో జరుగుతుంది. దరఖాస్తు ఫీజు: ప్రతి దరఖాస్తుకు రూ. 3,00,000/- (మూడు లక్షలు) నాన్-రిఫండబుల్ ఫీజు చెల్లించాలి. చెల్లింపు విధానం: డిమాండ్ డ్రాఫ్ట్ (డి డి) లేదా చలాన్ రూపంలో "జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, నిర్మల్" లేదా "కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, తెలంగాణ ఎట్ హైదరాబాద్" పేరు మీద తీయాలి. దరఖాస్తు ఫారాలు: దరఖాస్తు ఫారాలు కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ వద్ద ఉచితంగా లభిస్తాయి. దాఖలు చేయవలసిన స్థలం: దరఖాస్తులను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, నిర్మల్, 2వ అంతస్తు, రూం నెం. 13, ఐ డి ఓ సి కలెక్టరేట్, నిర్మల్ లో దాఖలు చేయాలి. అవసరమైన పత్రాలు: ప్రతి దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలి.ఒక వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాలకైనా, ఎన్ని దరఖాస్తులైనా వేయడానికి అవకాశం కల్పించారు.మరిన్ని వివరాల కోసం ఈ దిగువ ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు: మొ. అబ్దుల్ రజాక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డీపీ ఈఓ, నిర్మల్: 8712658774 నజీర్ హుస్సేన్, సీఐ భైంసా: 8712658790 ఎన్. రంగస్వామి, సీఐ నిర్మల్: 8712658791ప్రకటన జారీ చేసినవారు:మొ. అబ్దుల్ రజాక్,జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, నిర్మల్

## భారత నాగరిక ఆత్మ సంరక్షకునిగా వందేళ్ల

# ఆర్ఎస్ఎస్..శతాబ్ది ప్రత్యేకం..




అక్టోబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)

ప్రపంచంలో కొన్ని సంస్థలు మాత్రమే వంద సంవత్సరాలుగా ఒక దేశపు దిశను నిశ్శబ్దంగా, స్థిరంగా ప్రభావితం చేశామని చెప్పుకోగలవు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అటువంటి దృగ్విషయం. ఇది కేవలం ఒక సంస్థ కాదు. ఇది ఆధునిక భారతదేశ కథ నుండి విడదీయరానిదిగా మారిన ఉద్యమం. నా వృత్తి జీవితంలో ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలను నేను గమనించాను. వాటితో నిమగ్నమయ్యాను. అయినప్పటికీ ఒక శతాబ్దంలో ఆర్ఎస్ఎస్ సాధించిన దానికి సమాంతరాన్ని కనుగొనడం నాకు కష్టమవుతుంది.సంఘ్ వ్యక్తులను ఆకృతి చేసింది, ప్రతి సామాజిక రంగంలోకి ప్రవేశించింది, జాతీయ రాజకీయాలను ప్రకటించకుండా ప్రభావితం చేసింది, అన్నింటికంటే ముఖ్యంగా భారతదేశ నాగరికత ఆత్మను కాపాడింది. 2025లో ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున, దాని ప్రయాణాన్ని జరుపుకోవడమే కాకుండా దాని నిశ్శబ్ద శక్తిని, దాని సైద్ధాంతిక పునాదులను, ఈ దేశ భవిష్యత్తుకు దాని నిరంతర ఔచిత్యాన్ని గుర్తించడం కూడా ముఖ్యమని నేను భావిస్తున్నాను.

### జాతీయ ఉద్యమం ఆవిర్భావం...

ఆర్ఎస్ఎస్ ను1925లో నాగ్‌పూర్‌లో డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించారు. ఆయన శిక్షణ ద్వారా వైద్యుడు, కానీ ముఖ్యంగా దృఢ నిశ్చయంతో జాతీయవాది. వలస పాలనలో సాంస్కృతిక విచ్ఛిన్నతను, భారతీయులలో విశ్వాసం కోల్పోవడాన్ని హెడ్గేవార్ ప్రత్యక్షంగా చూశారు. రాజకీయ స్వేచ్ఛ మాత్రమే భారతదేశాన్ని బలోపేతం చేయదని ఆయన అర్థం చేసుకున్నారునిజమైన స్వాతంత్ర్యానికి సాంస్కృతిక పునరుజ్జీవనం, వారసత్వంలో పాతుకుపోయిన సమిష్టి గుర్తింపు నుండి వచ్చిన అంతర్గత బలం అవసరం. డాక్టర్ హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్ ని ఒక రాజకీయ పార్టీగా కాకుండా ఒక సాంస్కృతిక శక్తిగా భావించారు. ఆయన దృష్టి సూటిగా ఉంది: బలమైన, క్రమశిక్షణ కలిగిన వ్యక్తులను నిర్మించండి, వారు బలమైన దేశాన్ని నిర్మిస్తారు.జాతీయ పునరుజ్జీవనం అట్టడుగు స్థాయిలో వ్యక్తిత్వ నిర్మాణం ద్వారా మాత్రమే సాధ్యమని ఆయన నమ్మారు. నాగ్‌పూర్‌లోని సందులలో శారీరక శిక్షణ, సాంస్కృతిక విద్య కోసం కొద్ది మంది యువకులు గుమిగూడడంతో ప్రారంభమైన ఉద్యమం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక- సాంస్కృతిక ఉద్యమంగా మారింది.

### మేధో పునాదులు...

ప్రతి శాశ్వత ఉద్యమంలో దాని మూలాన్ని స్పష్టంగా చెప్పగల ఆలోచనాపరులు అవసరం. ఆర్ఎస్ఎస్ సంస్థాగత నైపుణ్యాలకు సరిపోయే మేధో లోతు కలిగిన సిద్ధాంతకర్తలచే పెంపొందించుకోవడం అదృష్టం. డాక్టర్ హెడ్గేవార్ సంఘ్‌కు పునాది వేశారు. కానీ దానికి సైద్ధాంతిక స్పష్టత, తాత్విక విస్తరణను ఇచ్చినది ఎం.ఎస్. గోల్వాల్కర్, ప్రేమగా గురూజీ అని పిలుస్తారు.గోల్వాల్కర్ రచనలు, ముఖ్యంగా 'బంచ్ ఆఫ్ థాట్స్, జాతీయతను రాజకీయ నినాదంగా కాకుండా సజీవ సాంస్కృతిక స్పృహగా వివరించాయి. ఆయనకు, దేశం అంటే కేవలం భౌగోళికం కాదు, అది ప్రజల ఆత్మ, వారి ధార్మిక తత్వం, వారి నాగరికత కొనసాగింపు. బాలాసాహెబ్ దేవరస్, రాజేంద్ర సింగ్, కె.ఎస్. సుదర్శన్ వంటి తదుపరి నాయకులు ఉద్యమాన్ని పదును పెట్టడానికి తమ స్వంత మేధో సామర్థ్యాలను తీసుకువచ్చారుప్రతి నాయకుడు తమ కాలంలో భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకున్నారు. సంఘ్ దిశను తదనుగుణంగా స్వీకరించారు, అయినప్పటికీ ప్రధాన దృష్టిని కోల్పోలేదు. సాంస్కృతిక ప్రాథమికాలలో పాతుకుపోయిన ఈ అనుకూలత సంఘ్ మేధో బలం.ప్రధాన ఎజెండా: వ్యక్తులను నిర్మించడం, దేశాన్ని నిర్మించడం..ఆర్ఎస్ఎస్ ను విమర్శకులు తరచుగా రాజకీయ ఒత్తిడి సమూహం లేదా మిలిటెంట్ జాతీయవాద సంస్థగా తప్పుగా అర్థం చేసుకుంటారు. ఆ వివరణ సారాంశాన్ని కోల్పోతుంది. వ్యక్తిగత వ్యక్తిత్వమే జాతీయ వ్యక్తిత్వానికి నిజమైన నిర్మాణ పదార్థం అని సంఘ్ ఎల్లప్పుడూ నమ్ముతుంది. దాని రోజువారీ 'శాఖ' సామాజిక, వ్యక్తిగత పరివర్తనకు అత్యంత అసలైన నమూనా.శాఖలో, స్వయంసేవకులు శారీరక క్రమశిక్షణ, సామూహిక ఆటలు, సాంస్కృతిక కథ చెప్పడం, దేశభక్తి గీతాలు, జాతీయ సమస్యలపై చర్చలలో పాల్గొంటారు. ఇవి యాదృచ్ఛిక కార్యకలాపాలు కావు. అవి క్రమశిక్షణ, ఐక్యత, సాంస్కృతిక గర్వం, మేధోపరమైన అవగాహనను పెంపొందించడానికి ఒక నిర్మాణాత్మక మార్గం. తదుపరి 100 సంవత్సరాలుముందున్న సవాళ్లు భయంకరమైనవి. ప్రపంచీకరణ, వినియోగదారులవాదం, డిజిటల్ పరధ్యానాలు, సైద్ధాంతిక యుద్ధాలు భారతదేశ సాంస్కృతిక విశ్వాసాన్ని పరీక్షిస్తాయి. సంఘ్ నాగరికత కొనసాగింపు సంరక్షకుడిగా తన పాత్రను కొనసాగించాల్సి ఉంటుంది. కోతను నిరోధించడానికి మాత్రమే కాకుండా ప్రపంచాన్ని దాని విలువలతో నడిపించడానికి భారతదేశాన్ని సిద్ధం చేయాలి. ఆర్ఎస్ఎస్ భవిష్యత్తు వ్యక్తులను మరింత శక్తివంతం చేయడం, సేవా ప్రాజెక్టులను విస్తరించడం, సామరస్యాన్ని బలోపేతం చేయడం, సాంస్కృతిక విద్యను లోతుగా చేయడంలో ఉంది. గత శతాబ్దం మనుగడ, ఏకీకరణ గురించి అయితే, తదుపరిది నాయకత్వం, ప్రపంచ నాగరికత సహకారం గురించి ఉండాలి.

### నాగరికతకు జ్యోతి వాహకుడు...

ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలు కేవలం ఒక మైలురాయి కాదుబీ ఇది ఒక జ్ఞాపకం. నాగరికతలు ప్రమాదవశాత్తు కాదు, చేతన ప్రయత్నం ద్వారా మనుగడ సాగిస్తాయని ఇది మనకు గుర్తు చేస్తుంది. రాజకీయాలు మాత్రమే సంస్కృతిని కాపాడలేవని ఇది మనకు గుర్తు చేస్తుంది. నిశ్శబ్దంగా, స్థిరంగా, నిస్వార్థంగా పనిచేసే సంస్థ అత్యంత శక్తివంతమైన సంస్థ అని ఇది మనకు గుర్తు చేస్తుంది. నాకు, ఆర్ఎస్ఎస్ భారతదేశ మనస్సాక్షి సంరక్షకుడిగా నిలుస్తుంది. ఈ దేశం దుర్బలంగా ఉన్నప్పుడు దాని ఆత్మను రక్షించింది, అనిశ్చితంగా ఉన్నప్పుడు విశ్వాసాన్ని నింపింది, ప్రపంచం దిశ కోసం చూస్తున్నప్పుడు దానిని నడిపించడానికి దానిని సిద్ధం చేసింది. ఒక తరం స్వయంసేవకుల నుండి మరొక తరం వరకు జ్యోతి ప్రజ్వలిస్తున్నప్పుడు, సంఘ్ జ్వాల ప్రకాశవంతంగా మండుతూనే ఉంది. ఒక శతాబ్దం తర్వాత, ఆర్ఎస్ఎస్ పాత సంస్థ కాదు, ఇది కాలాతీతమైనది. ఇది భారతదేశ నాగరిక ఆత్మ సంరక్షకుడిగా మిగిలిపోయింది. కొనసాగుతుంది.

**కె. కృష్ణ సాగర్ రావు, బిజెపి నాయకుడు, నేషన్ బిల్డింగ్ ఫౌండేషన్ ఛైర్మన్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్ సర్టిఫైడ్ స్ట్రాటజిస్ట్.**

## నిర్మల్ జిల్లాలో బాల బాలికలు క్రీడా జట్లను ఎంపిక



అక్టోబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) పాఠశాల క్రీడా సమాఖ్య (నిర్మల్ జిల్లా) ఆధ్వర్యంలో కరాటే (%ఖ%-17) కబడ్డీ (%ఖ%-14) బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలను నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి డి.భోజన్న, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ. రవీందర్ గౌడ్ వివరాలు వెల్లడించారు.

కరాటే %ఖ%-17 జిల్లా జట్టు ఎంపిక

ఎప్పుడు: అక్టోబర్ 13, 2025 (సోమవారం)

ఎక్కడ: ఎన్టీఆర్ మినీ స్టేడియం, నిర్మల్

ఎంపిక సమయం: ఉదయం 8:30 లోపు క్రీడాకారుల వేయింగ్ పూర్తి చేస్తారు.

వయస్సు పరిమితి (కటాఫ్): 01.01.2009 తర్వాత జన్మించిన %ఖ%-17 క్రీడాకారులు అర్హులు.

సంప్రదించాల్సినవారు: కన్వీనర్ కె. భోజన్న, పీఈటీ (94414 60632)బీ ఆర్గనైజర్ శ్రీకాంత్ (96038 69993).

కబడ్డీ %ఖ%-14 జిల్లా జట్టు ఎంపిక

ఎప్పుడు: అక్టోబర్ 13, 2025 (సోమవారం)

ఎక్కడ: జెడ్పీహెచ్ఎస్ వాడ్యాల్

రిపోర్టింగ్ సమయం: ఉదయం 9:00 కల్లా రిపోర్ట్ చేయాలి.

వయస్సు పరిమితి (కటాఫ్):

%ఖ%-14: 01.01.2012 తర్వాత జన్మించిన బాల, బాలికలు అర్హులు.

%ఖ%-17: 01.01.2009 తర్వాత జన్మించిన బాల, బాలికలు అర్హులు.

ముఖ్య సూచన: ప్రతి పాఠశాల నుండి గరిష్టంగా ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలు మాత్రమే ఈ పోటీలో పాల్గొనాలి.

సంప్రదించాల్సినవారు: కన్వీనర్ అశోక్ వర్మ, హెచ్ఎంబీ ఆర్గనైజర్ వై. వెంకటరమణ రావు, పీడీ (79891 55616, 94923 71116).

క్రీడాకారులు తప్పక తీసుకురావాల్సిన పత్రాలు

రెండు క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పాఠశాల నుండి కింది పత్రాల జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా తీసుకురావాలి:

బోనఫైడ్ (ప్రస్తుత తరగతి వివరాలతో)

పుట్టిన తేదీ ధ్రువపత్రం

గత సంవత్సరం ప్రోగ్రెస్ కార్డ్ (మార్క్స్ కార్డ్)

ఆధార్ కార్డ్

(సమాచారం: ఎస్‌జీఎఫ్ కార్యదర్శి, నిర్మల్)

## జన సురక్ష సాచురేషన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పన.



అక్టోబర్ 10 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) శుక్రవారం దస్తురాబాద్ మండలంలోని అకొండపేట గ్రామంలో, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో జన సురక్ష సాచురేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు, మహిళా స్వయం సంఘాలకు ఆర్థిక భాగస్వామ్యం, జన్ ధన్ ఖాతాలు, కేవైసీ ప్రాముఖ్యత, రుణాలు, సైబర్ నేరాలు, అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకు అధికారులు, మహిళా స్వయం సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# సమ్మర్ లో పవన్, చరణ్,
# చిరు..1000 కోట్లు?

టాలీవుడ్ మెగా ఫ్యామిలీకి చెందిన హీరోలంతా ఇప్పుడు తమ అప్ కమింగ్ మూవీస్ తో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వారిలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. రీసెంట్ గా ఓజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మిగతా ఆడియన్స్ కు కంప్లీట్ గా సాటిస్ఫై చేయలేకపోయినా.. ఫ్యాన్స్ కు మాత్రం సినిమా ఓ రేంజ్ లో నచ్చేసింది.సింపుల్ గా చెప్పాలంటే పండుగ చేసుకున్నారు. అయితే పవన్ చేతిలో ఉన్న మరో సినిమా ఉస్తాద్ భగత్ సింగ్ మూవీతో వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నారు. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ ఇప్పుడు శరవేగంగా జరుగుతోంది. పవన్ చిత్రీకరణ పార్ట్ కంప్లీట్ అవ్వగా.. 2026 సమ్మర్ లో రిలీజ్ కానుంది.అయితే పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ తో రానుండగా.. మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. విశ్వంభర, పెద్ది సినిమాలతో సందడి చేయనున్నారు విశ్వంభర మూవీ సమ్మర్ లో రిలీజ్ అవ్వనుందని ఇటీవల చిరు ప్రకటించగా.. చరణ్ పెద్ది సినిమా మార్చి 27వ తేదీన గ్రాండ్ గా విడుదల కానున్నట్లు ఆ మూవీ మేకర్స్ అనౌన్స్ చేశారు.



## అందాలరాశిని అదృష్టం వరించేనా?


రాశి ఖన్నా .. వెండితెరపై అందాల జలతారు. పాలసరస్సులో తెల్ల తామరలాంటి రాశి ఖన్నాకి అభిమానులు పెరగడానికి ఎక్కువ కాలం పట్టలేదు. అందం .. అమాయకత్వం కలగలిసినట్టుగా ఉండటమే రాశి ఖన్నాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఆమె తన కెరియర్ ను మొదలుపెట్టిన కొత్తలో, అవకాశాల కోసం తొందరపడినట్టుగా కనిపించలేదు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలనే పోషిస్తూ వెళ్లింది. ఈ ప్రయత్నంలో కొన్ని విజయాలు ఆమె ఖాతాలో చేరిపోయాయి. తొలినాళ్లలో రాశి ఖన్నా పెద్దగా స్కిన్ షో కూడా చేయలేదు. అయితే స్కిన్ షో చేయడానికి ఏ మాత్రం మొహమాటపడని కొంతమంది హీరోయిన్స్ నుంచి పోటీని తట్టుకోవడానికీ, బాలీవుడ్ దిశగా అడుగులు వేయడానికి రాశి ఖన్నా కూడా గ్లామర్ డోస్ పెంచే విషయంలో ఒక అడుగు ముందుకు వేయవలసి వచ్చింది.




## అందాల రాకుమారికి పెరుగుతున్న ఆఫర్లు

కొంతమంది హీరోయిన్లకు స్టార్ హీరోల జోడీకట్టే ఛాన్స్ ఆరంభంలోనే వస్తుంది. మరికొంత మంది హీరోయిన్స్ కి అలాంటి అవకాశాలు కాస్త లేట్ గా వస్తాయి. ఇంకొంతమంది హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాలలో వేషాల కోసం తొందరపడకుండా, నిదానంగా తమ కెరియర్ ను కొనసాగిస్తూ ఉంటారు. అలాంటివారి ప్రతిభకు అదృష్టం తోడైతే భారీ సినిమాలు నేరుగా వచ్చి పలకరిస్తాయి. సంచలన విజయాన్ని దోసిట్లో పెడతాయి. అలాంటి హీరోయిన్స్ లో ఒకరిగా రుక్మిణి వసంత్ కనిపిస్తుంది. 'సప్త సాగరాలు దాటి' సినిమా చూసినవారు, అమ్మాయి ఎంత పద్ధతిగా ఉంది అనుకున్నారు. ఈ మధ్య కాలంలో చీరకట్టులో ఇంత అందంగా ఉన్న హీరోయిన్స్ ను చూడలేదని చెప్పుకున్నారు. అయితే ఈ అమ్మాయి చీరకట్టులోనే బాగుంటుందనే అభిప్రాయాలు పెరుగుతూ ఉండటంతో, ఆ ముద్ర నుంచి బయటపడటానికి .. గ్లామరస్ గా మెరవడానికి రుక్మిణి ప్రయత్నం చేస్తూ వచ్చింది. సరిగ్గా ఆ సమయంలో వచ్చిన 'కాంతార చాప్టర్ 1' ఆమె ముచ్చట తీర్చింది. ఈ సినిమాలో యువరాణి పాత్రలో ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది.ఈ సినిమా ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ బద్ధకాన్ని వదిల్చి వేస్తోంది. ఈ నేపథ్యంలో కన్నడతో పాటు, తెలుగు .. తమిళ భాషల్లో ఆమెకి ఆఫర్లు పెరుగుతున్నట్టుగా తెలుస్తోంది. తెలుగు ఆడియన్స్ మాత్రం వెంకటేశ్ .. పవన్ కల్యాణ్ .. ప్రభాస్ వంటి సీనియర్ స్టార్ హీరోల సరసన నాయికగా ఈ బ్యూటీ సరిగ్గా కుదురుకుంటుందని అభిప్రాయ పడుతున్నారు.

## రామ్‌చరణ్ 'పెద్ది' నుంచి క్రేజీ న్యూస్




మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, డైరెక్టర్ బుచ్చి బాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతం చిత్రీకరణ రేపటి నుంచి పూణెలో మొదలుకానుంది. ఈ పాటలో రామ్‌చరణ్‌తో కలిసి జాన్వీ కపూర్ స్టెప్పులేయనున్నారు.ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలోని ఈ పాటను మెలోడీ, ఎనర్జీ కలగలిసిన ట్యూన్‌తో డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తుండగా, చరణ్ గ్రేస్, జాన్వీతో ఆయన కెమిస్ట్రీ ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని చిత్రబృందం భావిస్తోంది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో ఈ పాట కీలకంగా ఉండనుందని సమాచారం.

## నిధి చుట్టూ తిరిగే సస్పెన్స్ థ్రిల్లర్
# సిరీస్..'మారిగల్లు'

- కన్నడ నుంచి మరో సస్పెన్స్ థ్రిల్లర్
- కదంబరాజుల కాలంలో నడిచే కథ

కన్నడ నుంచి ఈ మధ్య కాలంలో వెబ్ సిరీస్ లు రావడం మొదలైంది. కన్నడ నుంచి ఆ మధ్య వచ్చిన 'అయ్యనా మానే' సిరీస్ కి విశేషమైన ఆదరణ లభించింది. అత్తాకోడళ్ల నేపథ్యంలో నడిచే ఈ కథ, లొకేషన్స్ పరంగా మంచి మార్కులు కొట్టేసింది. ఇటీవల వచ్చిన 'శోధ' సిరీస్ కి కూడా మంచి ఆదరణ లభించింది. ఇక ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి మరో సిరీస్ రెడీ అవుతోంది. ఆ సిరీస్ పేరే 'మారిగల్లు'.పునీత్ రాజ్ కుమార్ కి చెందిన బ్యానర్ పై ఈ సిరీస్ ను నిర్మించడం విశేషం. దేవరాజ్ పూజారి దర్శకత్వం వహించిన ఈ సిరీస్ ను, ఈ నెల 31వ తేదీన వివిధ భాషల్లో 'జీ 5'లో స్ట్రీమింగ్ కానుంది. ముత్తు గణేశ్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సిరీస్ లో, ప్రణ్ తేజ్ .. ప్రశాంత్ సిద్ధ .. రంగాయన రఘు .. గోపాలకృష్ణ దేశ్ పాండే .. నినాద్ ప్రధానమైన పాత్రలను పోషించారు. కథ విషయానికి వస్తే కదంబ రాజుల కాలంలోను .. 1990ల లోను ఈ కథ నడుస్తుంది. కదంబ రాజులు తమ పాలనా కాలంలో అపారమైన నిధిని శత్రువుల కంటపడకుండా దాచారనే ఒక కథ ప్రచారంలో ఉంటుంది. ఆ నిధిని సొంతం చేసుకోవాలనే దురాశతో 1990లలో కొంతమంది బయల్దేరుతారు. ఆ ప్రయత్నంలో వాళ్లకి ఎదురయ్యే అనుభవాలు .. సవాళ్లు మిగిలిన కథ. 6 ఎపిసోడ్స్ గా రానున్న ఈ సిరీస్, ఏ స్థాయిలో మెప్పిస్తుందనేది చూడాలి.

